ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

File Copy
Dept. of Information and Public Relations, Govt. A. P.

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా పోస్టు ద్వారా	
	రు. పై.	రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్తమానేతర మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

సంపుటి 9 : సంచిక 1 | విజయవాడ, జులై 1, 1968 సోమవారం | 6 పేజీలు : 12 పైసలు

ప్రాచీన భారత దేశంలో సంచార చిత్రశాలలు

న్యూఢిల్లీ, జూన్ 30— ప్రాచీన భారత దేశంలో అసంఖ్యాకమైన స్థిర చిత్ర ప్రదర్శన శాలలతో బాటు సంచార ప్రదర్శన శాలలు కూడా వున్నాయి.

భారత దేశంలో తొలి చిత్రకారుని ప్రస్తావన లామ్‌గర్ గుహాలలోని క్రీస్తు తరువాత రెండవ శతాబ్దపు చిత్తడువులలో ఉటంకించబడింది.

ఈ విషయాలన్నీ భారతీయ వస్తు ప్రదర్శనశాల డైరెక్టర్ శ్రీ పి. శివరామమూర్తి వ్రాసిన "దక్షిణ భారత దృశ్యచిత్రాలు" అనే గ్రంథంలో వున్నాయి.

"ధర్మ సంస్థల దుర్వినియోగం జరిగితే, తీవ్ర చర్యలు"

విజయవాడలో రాష్ట్ర మహాసభకు అధ్యక్షత వహిస్తూ మంత్రి శ్రీ రామలింగరాజు హెచ్చరిక

బీహార్ లో రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటు

కాంగ్రెసుతో సహా వివిధ పక్షాల హర్షం

పాట్నా, జూన్ 30—

రాష్ట్ర శాసన సభను రద్దు చేసి, రాష్ట్రపతి పాలన పెట్టినందుకు బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ నిన్న తన హర్షాన్ని తెలియజేసింది.

సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం చర్యలపై తీర్పు చెప్పే అవకాశం ఇప్పుడు ప్రజలకు లభించిందని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజేంద్ర మిశ్రా అన్నారు.

ప్రభుత్వంలోని కుక్కగొడుగు పార్టీలు పరిపాలనలో ఏమి చేసింది ప్రజలు ఇప్పుడు గుర్తిస్తారని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నేవల్‌నారాయణ్ యాదవ్ వ్యాఖ్యానించారు. గతంలో స్థిరమైన ప్రభుత్వాన్ని కాంగ్రెసు ఏర్పాటు చేయగలిగిందని, ప్రజలు తమ పార్టీపై విశ్వాసం వుంచితే, స్థిరమైన ప్రభుత్వాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేయగలదని ఆయన అన్నారు. తమకు ఇప్పుడు ఎక్కువ బాధ్యత ఉందని కాంగ్రెస్ వాదులు గుర్తించాలని, మధ్యంతరం ఎన్నికలను సంఘటితంగా ఎదుర్కోవాలని కూడా ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్య విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని తాము ఆహ్వానిస్తున్నామని జనసంఘ్ మంత్రి శ్రీ రామ్‌దేవ్ మహాదేవ్ అన్నారు. ఆయన ఒకప్రకటనలో ఈ విషయం చెప్పారు. ఈ నిర్ణయం మూలంగా రాష్ట్రంలోని అభివృద్ధి నిరోధక శక్తులకు పెద్దదెబ్బ తగిలిందనికూడా ఆయన అన్నారు. ప్రజలు తమకు ఇష్టమైనవారిని ఎన్నుకునే అవకాశం లభించిందన్నారు.

మామూలుగా రాష్ట్రపతి పాలన విధించడానికి ప్రజాస్వామిక వాదులు ఇష్టపడరని, కాని, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో అది మంచి చేస్తుందని భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షులు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా అన్నారు.

ఇందువల్ల పార్టీల మార్పిడిదారుల మూలంగా ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోతుందన్నారు.

శ్రీ పస్వాన్ శాంతి

తన రాజీనామా పత్రంలో చేసిన సూచనను అంగీకరించినందుకు ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగుతున్న శ్రీభోలా పస్వాన్ శాస్త్రి తన హర్షాన్ని ప్రకటించారు.

తమ అభిప్రాయాన్ని తెలియజేయడానికి, తన హక్కును నిలబెట్టుకోడానికి ప్రజలకు మరొక అవకాశం లభించిందని ఆయన తెలియజేశారు.

కేరళ ప్రభుత్వం పట్ల సమన్వయ సంఘం వైఖరి

కాంగ్రెస్ కార్యదర్శి తీవ్ర విమర్శ

తిరువేంద్రం, జూన్ 30— కేరళ ఫ్రంట్ ప్రభుత్వంలో ఒకరిపై మరొకరు చేసుకున్న ఆరోపణలను ప్రజలకు తెలియజేయరాదనే సమన్వయ సంఘ నిర్ణయం, మంత్రులు చేసే అవక తవకలను ప్రజలకు తెలియనీయరాదనే అభిప్రాయాన్ని ప్రోత్సహించినట్టు కాగలదని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. శంకర్ నారాయణన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

తన సహచరులలో ఒకరిపై కుట్ర జరుగుతున్నట్టు ముఖ్యమంత్రికి తెలియజేయగా దానిని ప్రజల ముందు వుంచవలసిన బాధ్యత ముఖ్యమంత్రికి వున్నదని, ఈ విషయాన్ని ప్రజలతో సంబంధంలేని సమన్వయ సంఘానికి తెలియజేయమనడం ప్రజలకు తృప్తి కలిగించదని ఆయన అన్నారు.

కేరళలోని 80 శాతం రైతులను చతుర్థ ప్రణాళికలో సహకార రంగంలోకి తీసుకురావాలని ప్రభుత్వంతలపెట్టినట్టు త్రివేంద్రం వార్త.

అక్రమాలను అరికట్టడానికే కొత్త చట్టమని విశదీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 30—

సక్రమంగా పని చేసే దేవాదాయ, ధర్మాదాయ సంస్థల జోలికి ప్రభుత్వం పోదని, అక్రమ నిర్వహణను అరికట్టడానికి నూతన చట్టాన్ని తీవ్రంగా అమలుపరచడం జరుగుతుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు నేడు ఇక్కడ తెలియజేశారు.

దేవాదాయ సంస్థలను సక్రమంగా,పవిత్ర లక్ష్యంతో నిర్వహించడానికి వీలుగా పెద్దలు ఇచ్చిన సలహా సంప్రతింపులపై నూతన చట్టాన్ని రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు, ఈ చట్టాలు శాశ్వతం కావని ప్రజల, ప్రజాప్రతినిధుల సలహాలను తీసుకుంటూ ఎప్పటికప్పుడు సవరణలను చేసుకొనవచ్చునని, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయసంస్థల మహాసభ చేసిన సూచనలను సలహాలను ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ధర్మదాయ సంస్థల మహాసభకు ఆయన నేడిక్కడ అధ్యక్షత వహిస్తూ పై విధంగా అన్నారు.

ధర్మ సంస్థలన్నీ సక్రమంగా నిర్వహింపబడగలవని ఆయనఅన్నారు. అధిక సంఖ్యాకమైన సంస్థలు ధనాన్ని దుర్వినియోగపరచడంవల్లనే చట్టాన్ని కట్టుదిట్టం చేయడం జరిగిందని, ఏ సంస్థకు నష్టం కలుగచేయాలనే దృష్టి ప్రభుత్వానికి లేదని ఆయన వెల్లడించారు.

కొంతమంది దాతలు నిర్దిష్టమైన ఆశయాలతో సంస్థలను నెలకొల్పారని, వాటి ఆశయాలకు అనుగుణంగానే ప్రభుత్వం వ్యవహరించ గలదని, అట్టి వాటికి మినహాయింపులు పుండగలవని, అంత మాత్రాన ఆందోళన చెంద నక్కర లేదని మంత్రి తెలియజేశారు.

సంస్థల అధినంలో వందలాది ఎకరాలు వుండి, వాటిపైన అనుకొన్నంత గా ఆదాయం రానప్పుడు చట్టాన్ని అమలు చేయకతప్పదని, తగు కఠిన చర్యలు కూడా గైకొనగలమని ఆయన అన్నారు.

ధర్మాదాయం దుర్వినియోగం అవుతున్నప్పుడు దానిని అరికట్టడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమించడం అవసరమని, నిర్వహణకు ధర్మ సంస్థల నుంచి ప్రభుత్వం విరాళాలు సేకరిస్తోందని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ అధికారుల నియామకం విషయం ప్రస్తావించి, ట్రస్టీలుచేసే పొరపాట్లకు బాధ్యత వహించేవారు వుండవలసిన కారణంగా అధికారులను నియమించడం జరుగుతోందని, ఆదాయంలేని సంస్థలకు అధికారులను నియమించబోమని ఆయన వెల్లడించారు.

ధర్మాదాయ నిధులను సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు వినియోగించే విషయం ప్రస్తావించి, గత చట్టంలో అవకాశాన్ని కల్పించినా ఈ చట్టం దాన్ని నిరోధించిందని అన్నారు. నిధులను అధ్యాత్మిక ప్రబోధానికి, వేద కళాశాలల స్థాపనకోసం మాత్రమే వినియోగించడం జరగగలదని అన్నారు.

అహ్వాన సంఘాధ్యక్షుని ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల ప్రథమ మహాసభలఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ బదన వీరరాఘవరావు మాట్లాడుతూ, కొన్ని ధర్మాదాయ సంస్థలు సక్రమంగా నిర్వహింపబడుట లేదనే కారణంగా ప్రభుత్వం నిర్బంధంగా శాసన విధానాలను అమలు జరుపడం అంతగా మంచిది కాదని అన్నారు.

దానధర్మాలచే నిర్వహింపబడే సంస్థల వద్ద వన్నులు వసూలు చేయరాదని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ సంస్థల ప్రథమ సమావేశం నేటి ఉదయం ఇక్కడ శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆర్యవైశ్య కల్యాణ మండిరంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత జరిగినది.

రాష్ట్ర వ్యాప్తంగా సమావేశానికి 370 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

తొలుత పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బదన వీరరాఘవరావు ముఖ్య అతిథులకు పుష్పమాలలను సమర్పించారు.

సభాకార్యక్రమం వేదపఠనంతో ప్రారంభమయినది.

శ్రీ కొంకిమళ్ళ చంద్రశేఖరగుప్త సభలో చర్చనీయాంశాలను వివరించారు.

ఆహ్వానసంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుడివాడ పేర్రాజు రాష్ట్రమంత్రి శ్రీ రామలింగరాజు, శ్రీ వన్నాలాల్‌పిట్టి శ్రీ పైడా రామకృష్ణమూర్తి ప్రభృతులకు సన్మాన పత్రాలను సమర్పించారు.

శ్రీ గోపు శేషావతారం విజ్ఞాపనపత్రం సమర్పించగా శ్రీ సంకా పూర్ణచంద్రరావు సందేశాలను చదివి వినిపించారు.

శ్రీ యుతులు మల్లెల శ్రీరామమూర్తి, తూములూరి లక్ష్మీనారాయణ, వన్నాలాల్‌పిట్టి, శ్రీమతి ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి మద్దిరంగనాయకమ్మ కొంకిమళ్ళి నాగభూషణరావు ప్రభృతులు నూతన ధర్మానాయ, దేవాదాయ చట్టంలోని లోపాలను వివరించి, వాటిని ప్రభుత్వం సరిదిద్ది ధర్మ సంస్థలు సక్రమంగా మన గలిగేటట్టు చూడవలసినదిగా అభ్యర్థించారు.

ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు శ్రీకూనల పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.

సమావేశానికి రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావు హాజరయ్యారు.

నేటిసాయంత్రం జరిగే సమావేశంలో కొన్నిముఖ్యమైన తీర్మానాలను ఆమోదిస్తారు.

లోకంతీరు

"అస్తమానం ఆ వెర్రి మొర్రి కథలు రాయకపోతే మీదు కూడా ఓ గైడు రాయ కూడదుటండీ ? పోలెడు సంపాయించుకోవచ్చు."

హైదరాబాద్ సమీపంలో తుపాకీ కాల్పులు

25 మందికి గాయాలు : కానిస్టేబుల్ అత్యాచారంపై ప్రజల ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 30—

గత రాత్రి ఇక్కడి చంద్రయ్య గుట్టవద్ద అయిదువందల మందిగల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు తుపాకీ కాల్పులు జరిపారు. తుపాకీ గాయం తగిలిన ఒక వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు.

అతనికి ప్రమాదం తప్పిందదని మాత్రం తెలియ వచ్చినది.

కేంద్ర రిజర్వు పోలీసు దళానికి చెందిన ఒక సభ్యుడు స్త్రీని మానభంగం చేయబోగా, ఆమె కేకలు పెట్టిందట. దానితో అక్కడికి చాలా మంది పరుగెత్తుకు వచ్చారు; ప్రక్కనే వున్న కేంద్రం నుంచి పోలీసులు కూడా వచ్చి ఆ పోలీసును అరెస్టుచేసి, అతనిని ఒక బోటు పుంచి రాళ్ళు వేశారు. ఆ పోలీసును తమకు అప్పగించాలని ప్రజలు ఒత్తిడి చేశారు. కాని, అందుకు పోలీసులు అంగీకరించలేదు. దానితో గుంపు రెచ్చిపోయి పోలీసు కేంద్రంపై రాళ్ళు, కర్రలు, ఇటుకలతో దాడి చేశారని పోలీసువర్గం కథనం.

ఈ సంఘర్షణలో 15 మంది పోలీసులతో సహా 25 మందికి గాయాలు తగిలినవి.

చార్మినార్ కంట్రోలు రూమ్‌నుంచి అదనపు పోలీసు బలగాలు రావడానికిపూర్వం ప్రక్కనేవున్న కేంద్ర రిజర్వు పోలీసు బారక్స్‌నుంచి కొందరు పోలీసులునచ్చి లాఠీలతో ప్రజలపై దాడి చేశారని పోలీసు రిపోర్టులు బట్టి తెలుస్తున్నది.

పోలీసు వ్యాన్లను చూడగానే ప్రజలు రాళ్ళు విసరడం ప్రారంభించారట. ఒక పైలెట్ వ్యాన్ కిటికీలు పగలకొట్టారని, ఒక రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టరుతో సహా నలుగురు పోలీసులు గాయపడ్డారని [illegible]ని ఆసుపత్రికి పంపారని పోలీసు వర్గం [illegible]సం.

లాఠీ చార్జీవల్ల ప్రయో[illegible] లేదని తెలియగానే ముందు గుప్పు లేసుంచి తరువాత గుళ్ళలోను తుపాకీ కాల్పులు జరిపారట. తుపాకీ గుండు తగిలిన ఒక వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి పంపారు.

ప్రస్తుతం పరిస్థితి అదుపులో వున్నదని ఆ ప్రాంతంలో సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారని పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. వి. వి. సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులకు తెలియజేశారు. అత్యాచారానికి పాల్పడిన ఆ పోలీసుపై చర్య తీసుకొనబడుతుందని, కేంద్ర రిజర్వు పోలీసు దళం తమ బ్యారక్స్ దాటిరాకుండా చర్య తీసుకొనబడిందని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

మునిసిపల్ కౌన్సిలర్లలో సహా కొందరు స్థానిక ప్రముఖులు గల ఒక ప్రతినిధివర్గం శ్రీ సుబ్రహ్మణ్యంను కలుసుకుని కేంద్ర రిజర్వు పోలీసుదళం ఇచ్చవచ్చినట్టు ప్రవర్తించకుండా చర్య తీసుకోవాలని కోరారు.

ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చి ఇక్కడ పోలీస్ శిక్షణ పొందుతున్న కొంతమంది వ్యక్తులు పోలీస్ స్టేషన్‌పై దాడిచేసిన గుంపులో చేరారని తెలుస్తున్నది. అతనిపై విచారణ తమ అధికారుల చేస్తారనే కారణంలో తమ సహచరుణ్ణి విడుదల చేయమని వారు కోరినట్టు, అందుకు స్థానిక పోలీసులు నిరాకరించినట్టు తెలుస్తున్నది.

నిందితుడు పంజాబీయుని, త్రాగినస్థితిలో ఉన్నట్టు చెప్పబడుతున్నది.

ఫ్రాంక్ విలువ తగ్గింపు?

ప్రపంచం మార్కెట్‌లలో పదంరులు

పారిస్, జూన్ 30—ఫ్రెంచి ఫ్రాంక్ తీవ్ర ఇబ్బందులలో పడింది, ఫ్రాంక్‌విలువ పడిపోతుందని ప్రపంచ ద్రవ్య మార్కెట్‌లలో పుకార్లు వ్యాపించాయి, గత నవంబరు నెలలో బ్రిటిష్ పౌండు విలువ తగ్గించడానికి ముందు ఇలాంటి పుకార్లే ప్రపంచ ద్రవ్యమార్కెట్‌లలో వ్యాపించాయి.

ఈ వారాంతం లోపలగాని, లేక సమీప భవిష్యత్తులోగాని ఫ్రాంక్ విలువ తగ్గింపు జరిగితే ఇప్పుడు లక్షిక నిపుణులు ఆశ్చర్యపడరు.

ప్రతిష్టలోసం ఫ్రెసిడెంట్ డిగోల్ ఫ్రాంక్ విలువను నిలబెట్టడానికి గట్టి ప్రయత్నం చేయవచ్చు. కాని, తర్వాతనైనా దాని విలువ తగ్గించక తప్పని పరిస్థితిని ఆయన ఎదుర్కొనవలసి వస్తుంది. ఫ్రెంచి చరిత్రలోనే ఎరుగనివిధంగా ఇటీవల జరిగిన దేశవ్యాపిత సమ్మె ఫలితాలను ఆయన ఏవిధంగాతప్పిస్తాడని ఆర్థిక మంది నిపుణులు సందేహాలను వ్యక్తపడుస్తున్నారు.

దేశంలో సోషలిస్టు పార్టీలమధ్య సమైక్యత

అధికారం నుంచి కాంగ్రెసు పార్టీ తొలగింపుకుఅవసరమని పి.ఎస్.పి. సూచన

బొంబాయి, జూన్ 30—

కాంగ్రెసు పరిపాలనను అంతమొందించడానికి అభ్యుదయకరమైన సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి జాతీయ, సోషలిస్టు శక్తులు సమైక్యం కావాలని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

కాంగ్రెసు సంస్థ ప్రజల కోర్కెలను తీర్చలేకపోతున్నదని, పరస్పర విరుద్ధమైన సిద్ధాంతాలు కల రాజకీయపక్షాలతో ఏర్పడిన మిశ్రమ మంత్రివర్గాలు కూడా ప్రజల అవసరాలను తీర్చలేక పోతున్నవని ఆ ప్రకటనలో పేర్కొన్నది.

కాంగ్రెసుపార్టీ స్థానాన్ని భర్తీ చేసే పరిస్థితిలో ఏ పార్టీ లేదని, దీనివల్ల ప్రజలలో నిరాశ ప్రబలుతున్నదని పి. ఎస్, పి. జాతీయ కార్యవర్గం స్పష్టం చేసింది.

అందువల్ల కాంగ్రెసుకు వ్యతిరేకత మాత్రమేగాక, సిద్ధాంత సామీప్యంగల పార్టీలతో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడాలని ఆ ప్రకటనలో సూచించారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీలో వస్తున్న మార్పులవల్ల జాతీయ కార్యవర్గం హర్షం వెలిబుచ్చింది. కమ్యూనిస్టు పార్టీని తాము ఇప్పటికీ వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో వస్తున్న మార్పులను భారత కమ్యూనిస్టు పార్టీ కూడా గుర్తించి, వాటిని అమలుజరపాలని పి. ఎస్.పి. కోరింది.

దేశంలో ఒకే సోషలిస్టు పార్టీ ఈనాడు అవసరమని, కార్యాచరణలో సమైక్యాన్ని సాధించడానికి పి.ఎస్.పి. అధ్యక్షులు సోషలిస్టు పార్టీల సమావేశాన్ని ఏర్పాటుచేయగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసును అధికారంలో నుంచి తొలగించవలసిన అవశ్యకత ఎంతైనా కలదని పేర్కొంటూ, అదే సమయంలో కాంగ్రెసు స్థానంలో సోషలిజం, ప్రజాస్వామ్యం, జాతీయతకు అంకితమైన రాజకీయపక్షాలు అధికారంలోకి రావాలని జాతీయ కార్యవర్గం పేర్కొన్నది.

ఈ లక్ష్యసాధనకు ఎన్నికల సర్దుబాట్లు అవసరమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అట్టి సర్దుబాటు కేవలం ఎన్నికలకే పరిమితం కావాలని, కనీస కార్యక్రమానికి గాని, మిశ్రమ మంత్రివర్గాలలో పాల్గొనడానికిగాని వీలుగా వుండరాదని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

కౌలాలంపూర్, జూన్ 30— తిరువాన్కూరు సోదరీమణులు పద్మిని, రాగిణిలను ప్రయాణం చేసేందుకు కౌలాలంపూర్ అధికారులు అనుమతించలేదు.

మహాత్ముని ఆదర్శాలు: యువకుల పాత్ర

శ్రీ మురార్జీ వివరణ

ఢిల్లీ, జూన్ 30— ఇండియాలో ప్రజలు - ముఖ్యంగా విద్యార్థులు సత్యాహింసలు పాటించినట్టయితే సాంఘిక, రాజకీయ, ఆర్థిక సమస్యలకు పరిష్కారం కుదురుతుందని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ అన్నారు.

ఇక్కడ హరిజనవాడలోని వాల్మీకి మందిరంలో నాలుగు రోజులు జరిగే యువజన శిబిరాన్ని శ్రీ మురార్జీ నిన్న ప్రారంభించారు.

ఇక్కడ మహాత్ముడు వివసించేవారు. ప్రార్థన సమావేశాలను నిర్వహించే వారు.

ఇండియా విదేశపెత్తనాలకు గురికాకుండా రాజకీయం గాను, ఆర్థికంగాను బలవత్తరంగా వుండాలని, భయ దారుల నుంచి సామ్రాజ్యవాద బంధనాల నుంచి ప్రపంచం విముక్తి నొందాలని, ఇవన్నీ సాధించేవరకు మహాత్ముని ఆశయాలను సాధించడానికి ప్రజలేమీ చేసినట్టు కాదని శ్రీ మురార్జీ అన్నారు.

ఇందుకు యువతరం కృషిచేయాలని ఆయన సలహా ఇచ్చారు.

నాగభూమిలో యుద్ధ విరమణ పొడిగింపు

అధికార రీత్యా ప్రకటన

కోహిమా, జూన్ 30— నాగ భూమి యుద్ధ విరమణను ప్రస్తుతానికి నెల రోజుల పాటు పొడిగిస్తూ ఒక ప్రకటన జారీచేశారు.

నాగభూమిలో సైనిక చర్యలను 1968 జులై 31 వ తేదీ వరకు రద్దుచేసినట్టు నాగభూమి గవర్నర్ ఒక ఉత్తర్వు జారీచేశారు.

నాగభూమిలో పరిస్థితి మొత్తం మీద ప్రశాంతంగా వున్నది. జూన్ ఏడవ తేదీన కోహిమా సమీపంలో భద్రతా దళాలకు అజ్ఞాత నాగ నాయకులకు మధ్య తీవ్ర సంఘర్షణ జరిగిన తర్వాత ఇప్పటివరకు తిరిగి పెట్టి సంఘర్షణ జరగలేదు.

భిన్నత్వంలో ఏకత్వం

భారతీయ సంస్కృతి విశిష్టతపై కేంద్ర మంత్రి డాక్టర్ రావు వివరణ

రాయచూర్, జూన్ 30—భారత దేశం విశాలమైన దేశమని, వివిధ భాషలు, వివిధ సంస్కృతులు కలిగిన దేశమని, భిన్నత్వంలో ఏకత్వం సాధించాలని, శతాబ్దాలుగా తన్న సమస్యల పరిష్కారానికి ప్రజల మధ్య సహనం, సౌభ్రాతృత్వం కొరకు కృషిచేయాలని కేంద్ర రవాణా, షిప్పింగ్ శాఖల మంత్రి శ్రీ వి. కె. ఆర్, వి. రావు నిన్న ఉద్బోధించారు.

ఇక్కడకు సమీపంలోని శ్రీరంగం మునిసిపాలిటీ చేసిన పారిశుద్ధ్యానికి సమాధానం చెబుతూ ఆయన పై విషయం చెప్పారు.

ఏదో కొద్దికాలం గాక సంవత్సరం పొడవునా యాత్రికులపై పన్ను విధించే అవకాశం మునిసిపాలిటీకి ఇవ్వాలన్న విజ్ఞప్తిని గురించి పరిశీలిస్తామన్నారు. వైద్య కళాశాల ఏర్పాటుచేసే విషయమై మునిసిపల్ కౌన్సిల్ చేసిన విజ్ఞప్తిని కూడా పరిశీలిస్తామన్నారు.

హిందూ సంస్కృతిని, వేదాంతాన్ని కాపాడాలని ఆయన సలహా యిచ్చారు.

అధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర దీక్షితార్ సన్నాసనక్రతం సమర్పించారు, తిరుక్కురల్ ఇంగ్లీషు ప్రతినికూడా ఆయనకు బహూకరించారు.

యువతరం, వృద్ధతరం

అంతరాలను పూరించడానికి వృద్ధతరం ముందుకు రావాలని శ్రీమతి తారకేశ్వరి సిన్హా సలహా

బొంబాయి, జూన్ 30—యువతరానికి, వయసు మళ్ళినవారికి మధ్యగల అంతరాలను భర్తీ చేయడానికి వయసు మళ్ళినవారే చొరవ చూపించాలని పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరిసిన్హా కోరారు.

యువకులపట్ల ముసలివారు ప్రేమాభిమానాలను, ప్రతిగా యువకులు ముసలివారిని అర్థం చేసుకోవాలని ఆమె అన్నారు.

యువకుల సభలో ఆమె ప్రసంగిస్తూ నేటి యువతరంలో పేరుకుపోయిన నిస్పృహే వారు పాల్పడే చర్యలకు కారణమని ఆమె పేర్కొన్నారు.

రాజకీయ యంత్రాంగం నుంచి యువతరం పూర్తి విశ్రాంతిని కోరుతున్నదని ఆమె పేర్కొన్నారు.

ప్రపంచంలో యువతరమంతా సమాజం సువ్యవస్థితంగా వుండాలన్నదానికి పూర్తి పడుతున్నారని, తమకు ఏది అక్కరలేదో దానికిమాత్రం స్పష్టము, సమగ్రము అయిన దృక్పథంతోనే వున్నారుగాని ఏమికావాలో మాత్రం తెలుసుకోలేక పోతున్నారని ఆమె అన్నారు.

శ్రీనగర్ లో టెలివిజన్ కేంద్రం

అలిండియా రేడియో యోచన

న్యూఢిల్లీ, జూన్ 30— శ్రీనగర్‌లో టెలివిజన్ కేంద్రాన్ని నెలకొల్పడానికి అలిండియా రేడియో యోచిస్తున్నది, ఇందుకు గల అనుకూల పరిస్థితులను అలిండియా రేడియో అధికారులు శ్రీనగర్ వెళ్ళి అప్పుడే తెలుసుకున్నారు. త్వరలో ఆ అధికారులు ఒక నివేదికను సమర్పిస్తారు. నివేదిక ననుసరించి ఎ. ఐ. ఆర్. ఏర్పాట్లుకై తదుపరి దర్యాప్తు చేస్తుంది.

న్యూఢిల్లీ, జూన్ 30— విదేశీయుల కోసం సెంట్రల్ హిందీ డైరెక్టొరేట్ వచ్చే జులై నుంచి హిందీలో కరెస్పాండెన్సు కోర్సులను ప్రారంభించనున్నది. ఇందులో జులై 25 లోగా చేరాలి.

కాశ్మీర్ సమస్యపై అబ్దుల్లా కొత్త ప్రతిపాదన

దురుద్దేశ పూర్వకమైనదని అధికార వర్గాల వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, జూన్ 30—

కాశ్మీరును అయిదు సంవత్సరాలపాటు సమితి అధీనంలో వుంచాలన్న షేక్ అబ్దుల్లా యోచన దుశ్చింతాపూర్వకమైనదని అధికార వర్గాలవారు అభివర్ణించారు.

సమితి ఎన్నడూ ఏ భూభాగాలపై పెత్తనం చెలాయించలేదని, అయితే పర్యవేక్షణమాత్రం వహించిందని, అటువంటి సందర్భాలలో కూడా ఏదో దేశం మాత్రం అధికారం వహించిందని ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

కాశ్మీర్ ప్రజల అభిప్రాయాలను సరకు చేయక కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు షేక్ అబ్దుల్లా దత్తం చేసినట్టగుపిస్తున్నదని అధికార వర్గాలు వ్యాఖ్యానించాయి.

కొత్త గ్రహం

ఇటాలియన్ శాస్త్రవేత్త ప్రకటన

పాంటా (ఇటలీ), జూన్ 30— ప్రొఫెసర్ రప్పాలె ఎన్‌దాండి, తాను ఒక నూతన గ్రహాన్ని కనుగొన్నట్టు నిన్న ప్రకటించారు.

ఈ నూతన గ్రహం సూర్యునికి - బుధగ్రహానికి మధ్య ఉంటుందని, సూర్యునికి దగ్గరగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

ఆ గ్రహాన్ని టెలిస్కోప్ ద్వారా చూడడం సాధ్యంకాదని. గ్రహమండలంలో దాని ప్రభావం. దాని శక్తులను అంచనా వేయడంద్వారా ఆ గ్రహాన్ని తాను కనుగొన్నట్టు ఆయన చెప్పారు.

78 సంవత్సరాల వయస్సుగల ఈ శాస్త్రవేత్తకు ఈ సంవత్సరపు ప్రముఖ పౌరుడుగా వార్షిక బహుమతి ఇచ్చిన సందర్భంలో ఈ విషయాన్ని ఆయన ప్రకటించారు.

ఆ గ్రహం వివరాలను ఆయన ఇంకేమీ తెలియజేయలేదు. తాను ఈ విషయాన్ని 1931లో కనుగొన్నానని, గత ముప్పైఏడు సంవత్సరాలుగా దానిని రహస్యంగా ఉంచానని, దాటికన్‌కు తెలియజేశానని ఆయన చెప్పారు.

కాలిఫోర్నియా రాష్ట్రంలో అల్లర్లు

కర్ఫ్యూ ఉల్లంఘన

రిచ్‌మాండ్ (కాలిఫోర్నియా), జూన్ 30- రిచ్‌మాండ్ నగరంలో మొన్న ఉదయం కర్ఫ్యూను ఉల్లంఘించి ప్రజలు అల్లర్లకు దిగారు. కొన్ని సందర్భాలలో గృహ దహనాలు కూడా జరిగినవి.

నీగ్రో యువకులు జట్టులు జట్టులుగా నగరంలోని ప్రధాన వీధులలో నిన్న అర్ధరాత్రి వరకు తిరిగారు.

రిచ్‌మాండ్‌లో రాత్రివేళల అల్లర్లు జరగడం ఇది రెండవసారి. మొన్న రాత్రి పది గంటలకు కర్ఫ్యూ విధించారు.

1967—68లో తూర్పు గోదావరి జిల్లాలో 27,724 పేపెట్టమీ, 1324 ట్యూబెట్టమీ అవరేషన్లు జరిగినట్టు కాకినాడ వార్త.

పునరావాస మండలి జులై 20న హైదరాబాద్‌లో సమావేశం

హైదరాబాదు, జూన్ 30— కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ పునరావాస మండలి ఇక్కడ జులై 20 న సమావేశ మవుతుంది.

దీనికి మాజీ మంత్రి శ్రీ మసూరాయ్ షా అధ్యక్షత వహిస్తారు.

దక్షిణ ప్రాంతాలలో పునరావాసితుల ఏర్పాట్ల విషయమై ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది.

దీనికి శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరవుతారు.

1968 జులై 1 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ పంచమి
పంచమి : ఉ॥ 8_11 పుబ్బ : రా॥ 3_50
వర్జ్యం : మ॥ 11_35 నుంచి 1_13 వరకు
* * *
1968 జులై 2 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ షష్టి
షష్టి : ఉ॥ 7_46 ఉత్తర : రా॥ 3_44
వర్జ్యం : మ॥ 11_00 నుంచి 12_36 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రపతి పరిపాలన

బీహారుకూడా రాష్ట్రపతి పరిపాలన క్రిందికి వచ్చింది. జనరల్ ఎన్నికల తర్వాత ఈవిధంగా జరిగిన నాల్గవ రాష్ట్రం బీహారు.

ఇంచుమించుగా ఇవే పరిస్థితులలో ఇంతకు ముందు మూడు రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత బీహారులో మరొక విధంగా ప్రవర్తించడానికి కేంద్రానికి అవకాశం లేదు. కనుకనే, గవర్నరు సిఫారసు చేసిన విధంగా శాసన సభను రద్దుచేసి, రాష్ట్రపతి పాలన విధించి, కొన్నాళ్ళ తర్వాత ఎన్నికలు జరపడానికి కేంద్రం నిశ్చయించింది.

ఇంత అత్యవసరంగా ఈ నిర్ణయం చేయడానికి మరొక ప్రబల కారణం వున్నది. బీహారు బడ్జెటును అసెంబ్లీ ఇంతవరకు ఆమోదించలేదు. అందువల్ల జులై 1 నుంచి సాధారణ పరిపాలన సాగించడానికి సయితం రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులేని స్థితి ఏర్పడుతుంది. భోలాపస్వాన్ ప్రభుత్వం రాజీనామా తర్వాత ఏ కొత్త మంత్రివర్గం అధికారానికి వచ్చినా జులై 1 లోగా బడ్జెట్టుకు అసెంబ్లీ ఆమోదాన్ని పొందడం అసంభవం తక్షణం రాష్ట్రపతి పాలన విధించడానికి ఇదే కారణం.

అయితే, బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్‌సిన్హా కోరినట్టు, కొన్నాళ్ళపాటు శాసనసభను సస్పెండ్ చేసి వుంచకూడదా అనే ప్రశ్నరావచ్చు. కాని, ఇటువంటి తాత్కాలిక చర్యలవల్ల బీహార్ సమస్య పరిష్కారం కాబోదని కేంద్ర ప్రభుత్వం సహేతుకంగానే భావించింది.

బీహారులో ఇప్పటికి పదిహేను నెలలలో మూడు ప్రభుత్వాలు టపటపరాలిపోయాయి. కొంతమంది శాసనసభ్యులు చీటికి మాటికి పార్టీలను మార్చి ఏ ప్రభుత్వాన్ని నిలవకుండా చేయడమే ఇందుకు కారణం. మొత్తం 85 మంది శాసన సభ్యులు కనీసం రెండుసార్లు పార్టీలు మార్చారు. వీరిలో కొందరు నాలుగేసి సార్లు పార్టీలు మార్చిన వారున్నారు. రామ్ ఘర్ రాజా శ్రీ కె. ఎన్. సింగ్ అందరిని తలదన్ని ఒకే రోజులో మూడుసార్లు తన అభిప్రాయాలను మార్చుకున్నారు. ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేయడంఆయన జనతా పార్టీకి ఒకహాబీగా పరిణమించింది.

ఈ పరిస్థితులలో శ్రీ భోలాపస్వాన్ శాస్త్రి మంత్రివర్గం రాజీనామా ఇవ్వకతప్పలేదు. దాని స్థానంలో మంత్రివర్గాన్ని నిర్మించడానికి కాంగ్రెసుపార్టీ ముందుకు వచ్చింది. కాని, అది కూడా శోషితదళ్, జనతా పార్టీవంటి అవకాశవాద పక్షాల సహాయంలేనిదే ప్రభుత్వాన్ని స్థాపించలేదు. వాటిని నమ్ముకొనడం కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదడమే.

అలాగే, శ్రీ భోలాపస్వాన్ మరొక అవకాశమివ్వ వలసిందిగా గవర్నర్‌ను కోరారు. అయితే, సుస్థిర ప్రభుత్వ స్థాపన శ్రీ పస్వాన్ వల్ల కూడా అయ్యేపనికాదని గవర్నరు భావించి, ఆయన కోర్కెను తిరస్కరించారు. ఇప్పటి శాసనసభనే కొనసాగించి మరొక మంత్రివర్గ నిర్మాణానికి ఏపార్టీకి అవకాశమిచ్చినా, చేజేతులా బీహారును అస్థిరత్వంపాలు చేయడమే కాగలదు.

కనుక, బీహారును కొన్ని నెలలపాటు రాష్ట్రపతి పాలనక్రింద వుంచడం అన్ని విధాల శ్రేయస్కరం. అస్థిర రాజకీయాలవల్ల కుంటు విడుతున్న రాష్ట్ర పరిపాలన గవర్నరు చేతిలో తిరిగి మెరుగు కాగల అవకాశం దీనివల్ల సిద్ధిస్తుంది. రాజకీయాలను జూదంగా మార్చివేసిన కొన్ని పార్టీలకు, శాసన సభ్యులకు తగిన గుణపాఠం నేర్పడానికి ప్రజలకు మరొక అవకాశం కలుగుతుంది. మధ్యంతర ఎన్నికల ఫలితంగా హరియానా రాజకీయ పరిస్థితి ప్రక్షాళితమైనట్టు బీహారులో కూడా కాగలదని ఆశించవచ్చు.

పాడి పంటలు

హెచ్చు పంటకు భూమిని తయారుచేసే పద్ధతులు

నేలలో నిరంతరం జరిగేభౌతిక, రసాయనిక జీవ రసాయనిక క్రియలద్వారాను, మార్పులద్వారాను ఆ నేల సారం, ఉత్పత్తిశక్తి ఆధారపడివుంటాయి. అత్యధికమైన పంటలు పండించుటకు అనువైన నేల సారవంతమై, నీరు, గాలి ధారాళంగా ప్రవహించుటకు అనుకూలమైన నిర్మాణం కలిగివుండాలి.

సాంద్రవ్యవసాయ పద్ధతులను అవలంబించుట వల్ల నేల త్వరితగతిని సారాన్ని కోల్పోతుంది. అందుచేత నేలకు తిరిగి పోషకపదార్థాలను వెంటనే సరఫరా చేయాలి. అదనులో పోషకపదార్థాలను నేలకు సరఫరా చేయకపోయినట్టయితే ఆ నేలలో మంచి పంటలను పండించుట కష్టం. నేలను ఒక బ్యాంకితో పోల్చవచ్చును. దానిలో నిధులను మనము చేర్చుతున్నకొలది దానిద్వారా మనకు వచ్చే రాబడి కూడా అధికంగా ఉంటుంది. అయితే. నేల అనే బ్యాంకిలో ఎటువంటి నిధులను మనం చేర్చాలి. వేటివల్ల నేల ఉత్పత్తిశక్తి అధికమౌతుంది? మంచి నిర్మాణమును, నేల ఉత్పత్తిశక్తిని అధికం చేయుటకు రసాయనికపుఎరువులు తృణధాన్యముల వేళ్ళు, మోళ్ళు, ఆకువచ్చని కాడలు ఎంతగానో తోడ్పడగలవని కనుగొనబడింది. భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తులో అవలంబించిన ఆధునిక వ్యవసాయ పద్ధతుల ననుసరించి గోధుమ పంట తరువాత జొన్న, మొక్కజొన్న పంటలను వేయుటవల్ల అత్యంత లాభదాయకమైన పంట పండినట్టు తేలింది. పై పరిస్థితులలో వేసే మెక్సికన్ గోధుమ సగటున హెక్టారుకు 500 కిలోగ్రాములు, దాని తరువాతవేసిన జొన్న 6,000 కిలోగ్రాముల పంట నిచ్చాయి. ఎక్కువగా రసాయనికపు ఎరువులను తీసుకొనే గోధుమలు ప్రవేశపెడుతున్న కొలది ఆయేటికాయేడు గోధుమ పంట ఎక్కువౌతున్నట్టు తెలుస్తున్నది. నేలలో కాడలు, మోళ్ళు మొదలైనవి చివుకుటవలన సూక్ష్మజీవులు మరింత చురుకుగా పనిచేయనారంభిస్తాయి. ఈ విధంగా విఘటనము చెందిన సేంద్రియ పదార్థము, సూక్ష్మజీవులచే విడువబడిన జిగురువంటి పదార్థము చేరి నీటిని ఇముడ్చుకొనగలిగిన సారవంతమైన మన్ను ఏర్పడుతుంది.

అనుకూలమైన సస్య పరివర్తనం ద్వారా ఆ యా సస్యముల వేళ్ళు నేలను సారవంతంగా చేయుటకు తోడ్పడతాయి. రేడియోయాక్టివ్ ఐసోటోప్ ఇంజక్షన్ పద్ధతిని తృణ ధాన్యాలపై అవలంబించి చూసినప్పుడు సొనారా-64 అనే ఎక్కువగా పండే మెక్సికన్ గోధుమ రకపు వేళ్ళు నేలలో సుమారు 40 సెంటీమీటర్ల లోతువరకు వ్యాపిస్తాయని తేలింది. అయితే మన దేశవాళి గోధుమ రకముల వేళ్ళు మాత్రము పైపైనే వున్నట్టు తేలింది. దీనినిబట్టి ఎక్కువగా పండే పొట్టిరకముల తృణ ధాన్యములకు నేలను సుమారు 40 సెంటిమీటర్ల లోతువరకు వ్యాపిస్తాయని తేలింది. అయితేమనదేశవాళి గోధుమరకముల వేళ్ళు మాత్రం పైపైనే వున్నట్టు తేలింది. దీనిని బట్టి ఎక్కువగా పండే పొట్టిరకాల తృణ ధాన్యములకు నేలను సుమారు 45 సెం॥ మీ॥ లోతువరకు దున్నినట్టయితే మంచి ఫలితాలు వుంటాయని తేలింది.

భారతదేశంలో సంవత్సరంలో నాలుగు నెలల పాటు వర్షాలు, మిగిలిన ఎనిమిది నెలలపాటు వర్షాభావం అనే విషయం మనకు తెలిసినదే. మన దేశంలో సుమారు 11 కోట్ల హెక్టారుల నేలలో వర్షాధారమున పంటలు పండుతున్నాయి. రాబీ పంట కాలంలో వర్షాధారమున పండే రెండవ పంటకు అతి తక్కువగా కురిసే వర్షం ద్వారాగాని. అంతకుముందు వర్షఋతువులో కురిసిన వర్షము ద్వారా నేలలోవల చేసిన తేమ ద్వారాగాని మొక్కలకు తేమ లభిస్తుంది. పంట ఎదిగే కాలంలో వర్షాలపై ఆధారపడుట కష్టం కనుక భూమి క్రింది పొరలో వర్షఋతువులో కురిసిన వర్షపు నీటి ద్వారా లభించే తేమను ఏ విధంగానైనా పదిలపరచుట అత్యంత లాభదాయకమైన పద్ధతి. నేల పైపొరలలో నీటిని ఇముడ్చుకొనునట్టు నేలను తగు విధంగా తయారుచేయుట ద్వారా వర్షాకాలంలో కురిసిన వర్షపు నీటిని లాభదాయకంగా పండే పంటకు ఉపయోగించుకొనవచ్చును. నేలను పైపైనే దున్నుటవలన పైపొరలోని నీరు ఎక్కువగా ఆవిరి కాకుండా విస్తృత ప్రాంతాలలో చొరగా తేమను పొదుపు చేయవచ్చును. ఒక్కొక్కచోట నేల గట్టిపొర ఏర్పడుటవల్ల లోపలి పొరలకు నీరు చేరకుండా అరికట్టబడుతుంది. అందుచేత ఇటువంటి చోట్ల ఆ గట్టి పొరలను పగులకొట్టి క్రింది పొరలకు తేమను చేరునట్టు చేయాలి.

ఏ విధమైన పైకప్పు లేకుండా ధారాపాతంగా కురిసే వర్షాలను గురియగు నేలల పైపొరకొట్టుకొని పోతుంది. ఈ పైపొర అతిసారవంతమైనది. వాస్తవంగా మొక్కలకు కావలసిన పోషక పదార్థాలు ఎక్కువగా ఈ పైపొర నుంచియే లభిస్తాయి. భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో జరిపిన పరిశోధనల ననుసరించి ఒక్క వర్షఋతువులో హెక్టారు నేల నుంచి ఎనిమిది టన్నుల సారవంతమైన పైపొర కొట్టుకొని పోయినట్టు అంచనా వేయబడింది.

ఒక్క వర్షఋతువులో కురిసిన 48 సెం॥ మీ॥ వర్షంలో 34 సెం॥ మీ॥ వర్షము నేల పైపొర కొట్టుకొని పోవుటకు కారణమైనట్టు తేలింది. నేలపై పొర నిర్మాణమును అభివృద్ధి పరచినట్టయితే వర్షపు నీరు లోపలి పొరలకు చేరి ప్రవాహ వేగమునకు పైపొర కొట్టుకొనిపోయే ప్రమాదం తగ్గుతుంది. నేల కోతను అరికట్టుటకు నేలకు అచ్ఛాదనగా సరియైన పంట అవసరమే.

మన దేశంలో నీటి పారుదల వసతిలేను, వర్షాధారంలేను పండే భూములలో పంటలు పండించవలసిన విధానమునకు శాస్త్రీయ పద్ధతులలో మార్గదర్శకమైన ఒక నిర్దిష్ట విధానమును రూపొందించాలి. ఈ లక్ష్యమును దృష్టిలో పెట్టుకొనియే భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తువారు "నేల నిర్మాణమునకు, దాని అభివృద్ధికి" సంబంధించిన వివిధ విషయాల పరిశీలనను ఒక సమన్వయ కృత పథకమును దేశంలోని వివిధ ప్రాంతాలలో ఎనిమిది కేంద్రాలు నెలకొల్పేను. వర్షాధారంలేను, నీటి పారుదల వసతి ద్వారాను అనేక రసాయనికపు ఎరువులను వాడి వివిధ వ్యవసాయ పద్ధతులను, సస్యపరివర్తన పద్ధతులను అవలంబించి అనేక పరిశోధనలు ఇటీవలనే ప్రారంభింపబడినవి. వివిధ శాస్త్రజ్ఞుల సమష్టి కృషి ఫలితంగా అనతి కాలంలోనే అత్యధికమైన పంటలను పండించుటకు ఈ పరిశోధనలు ఎంతగానో తోడ్పడగలవనుటలో సందేహం లేదు.

—[ఐ. సి. ఎ. ఆర్.]

ప్రొటీనుల కొరత తీర్చే కొత్తరకం వంగడాలు

మామూలుగా మన ఆహార పదార్థాలలో లభించే ప్రొటీనుల కన్న అత్యధికమైన ప్రొటీనులు లభించే ఆహారమును రూపొందించుటకై కొన్ని అంతర్జాతీయ సంస్థల సహాయ సహకారములతో ఒక అపూర్వమైన ప్రణాళిక రూపొందింపబడినది. ఇటువంటి ఆహార ధాన్యముల ఉత్పత్తికై ప్రపంచ విఖ్యాతి గాంచిన విజ్ఞాన శాస్త్రవేత్త, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టరు డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ నిర్విరామ కృషి గావించారు. ఈ కృషి ఫలితంగా ప్రొటీనులు అధికంగా లభించే ఆహారధాన్యములు మన ప్రజలకు పుష్కలంగా లభించగలవు.

పుష్టికరమైన ఆహార పదార్థాల కొరత దీనివల్ల తీరగలదన్న ఆశాభావమును డాక్టర్ స్వామినాథన్ వ్యక్తం చేశారు. "ఈ ప్రొటీనుల కొరత విజ్ఞాన శాస్త్రజ్ఞులకు ఒక సవాలు వంటిది. నానాటికీ పెరిగిపోతున్న జనాభాదృష్ట్యా మనకులభించే పుష్టికరమైన ఆహార పదార్థముల ప్రమాణము కూడా తగ్గిపోతున్నది. మన ప్రజలకు ఎంత ఎక్కువగా ఈ ఆహార పదార్థాలను సరఫరా చేయగలిగితే అంతగా మన విజ్ఞానశాస్త్రాలు లభివృద్ధి చెందినట్టు భావించవచ్చును" అన్నారు డాక్టర్ స్వామినాథన్.

ఇంకా పాఠశాలలకు వెళ్ళని చిన్న పిల్లలు మన జనాభాలో 10 శాతం వున్నారు. ఈ పిల్లలకు లభించే ప్రొటీనులు చాలా తక్కువ. ఇటువంటి పుష్టికరమైన ఆహార పదార్థములను ముందుగా ఇటువంటి పిల్లలకు సరఫరా చేయాలి, ఆర్థికంగా వెనుకబడివున్న వర్గాలకు లభించే ప్రొటీనులు ఇంతకంటె చాలా తక్కువేనని చెప్పాలి.మనదేశంలో 15 సంవత్సరాలకు లోబడిన బాలురు నూటికి 40 మందివరకూ వున్నారు. వీరికి లభించే ఆహారంలో ప్రొటీనులు గత 10 సంవత్సరాలలోను క్రమంగా 20 శాతంవరకూ తగ్గిపోయాయి.

సకలార్థసాధక ఆహార పదార్థాలను తయారు చేయుటలోను, నూనె పిండినుంచి ప్రొటీనులు అత్యధికముగా వుండే ఆహార పదార్థాలను తయారు చేయుటలోను, చేపలనుంచి ప్రొటీనులు అధికంగా వుండే ఆహార పదార్థాలను తయారు చేయుటలోను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ తగు చర్యలు తీసుకొంటున్నది.

త్వరితంగాను, అత్యధికంగాను పండే అత్యధికమైన ప్రొటీనులనిచ్చే కాయ ధాన్యాలను పండించే విషయంలో కూడా అతిముఖ్యమైన పరిశోధన కొనసాగుతున్నది. ఇటువంటి రకపు సోయా చిక్కుళ్ళు కూడా వృద్ధిచేయబడుతున్నాయి.

ఎక్కువగా నత్రజని ఎరువులను వాడుట వలన పంట బాగా పెరుగుటయే కాక, 20 నుంచి 30 శాతం వరకూ ప్రొటీనులు పెరిగినట్లు కూడా పరిశోధనలవలన తేలిందని డాక్టర్ స్వామినాథన్ చెప్పారు. 1967-68లోవాడినత్రజనిఎరువులద్వారా1,50,000 టన్నుల ప్రొటీనులు అధికంగా లభించినట్టు ఆయన చెప్పారు. వివిధ రకాల గోధుమ, వరి, బార్లీ,జొన్న, మొక్కజొన్న మొదలైన వాటినిపరీక్షించి వాటిలో ఏరకంద్వారా అత్యధికమైన ప్రొటీనులు లభించగలవో పరీక్షించబడింది, తైచుంగ్ 1 రకము, తైచుంగ్-65 రకాలలో 8 శాతమునకు బదులుగా 14శాతము ప్రొటీనులు లభించగలవని తేలింది.

సాధారణంగా మన ప్రజలు తీసుకునే ఆహారంలో ప్రొటీనులకొరత ఈ కొత్త రకపు గోధుమ, వరి రకాల ద్వారా చాలా వరకు తీరగలదని ఆశించబడుతున్నది.భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ జరిపిన పరిశోధనలననుసరించి, మన ఆహారంలోని ప్రొటీనుల కొరత అతిత్వరలో తీరే అవకాశమెంతైనా వున్నదని డాక్టర్ స్వామినాథన్ నొక్కివక్కాణించారు.

—ఐ.సి.ఎ.ఆర్.

ఐ. ఆర్ -8 అద్భుత ఫలితం

భారతదేశం నేడు ఎదుర్కొంటున్న ఆహార సమస్యను పరిష్కరించుటకు ఐ. ఆర్. "8" వరి వితనం ఆశాకిరణంలాగున వెలువడినది. డెల్టా, మెట్ట ప్రాంతాలకు, సారవా, దాళవా సాగులకు కూడ అనువుగా వుండుటచే ఎక్కువ మంది రైతులు ఈ వంగడమును ఉపయోగించుచున్నారు.

ఐ. ఆర్. 8 పంట 135 రోజులకు వచ్చును. ఎరువులు ఈ కింది మోతాదులకు తగ్గకుండ వేయవలెను.

సారవాపైరు; నత్రజని 80 పౌ. భాస్వరం 50 పౌ. పొటాషియం 30 పౌ.

దాళవా : నత్రజని 100 పౌ. భాస్వరం 50 పౌ. పొటాషియం 30 పౌ.

మూడు వంతులు నత్రజని ఎరువు, భాస్వరం, పొటాషియం ఎరువులు పూర్తిగా దమ్ములోనే వేయవలెను.

మిగిలిన అధిక రాలుబడి వంగడాల వలె దీనికి కూడ తెగుళ్ళు, కీటకముల బాధ ఎక్కువగానే వుండును. నారుమడియందు కనీసము రెండు దఫాలు ఎండ్రిను చల్లవలెను. చేనుపై కనీసం నాలుగు దఫాలు ఎండ్రిను లేక పారమారు, రెండు దఫాలు గమాక్సిను పొడి చల్లవలెను. అవసరమును బట్టి ఆరోపంకిను, కుమాన్ మొదలైన మందులు కూడ చల్లవలెను. కావలపంగిసైడు ఎక్కువగా వాడిన యడల ఆకులు ఎర్రబడును, గింజపాలు పోసుకొనిన తరువాత కూడ తెల్లకంకి, గొట్టాలపుడగుల వలన నష్టం వచ్చు అవకాశము యున్నందున, చేను కంకులలో యున్నప్పుడు కూడ గమాక్సిను పొడి రెండు దఫాలు అవసరమును బట్టి చల్లవలెను. సస్య రక్షణలో ఏ మాత్రం అశ్రద్ధ వహించినను పరియైన ఫలితం పొందలేకపోవచ్చును. గత సంవత్సరం ఫలితాలను పరీక్షించిన గరిష్ట పంట ఎకరాకు 65 బస్తాలు, సగటుపంట 35 బస్తాల వరకు వున్నది.

ఐ.ఆర్.8 నాము (Ratoon) లేక పిలక పంటకు పనికివచ్చును. గత అనుభవమును బట్టి చూడగా నాము పంట ఏడు వారములలో కోతకువచ్చును. పైరుకోసిన వెంటనే ఎకరాకు 50 పౌనులు నత్రజని నిచ్చి నీరు పెట్టవలెను.

వరుసలలో నాటివున్న యెడల చిన్న నాగలితో దున్నుట మంచిది. అవసరమున్నప్పుడు నీరు పెట్టవలెను, మొదటిపైరుకు వలెనే నాము పంటకుకూడ సస్య రక్షణ చర్యలు తీసుకొనవలెను. ఈ విధంగా యకరమునకు 15 బస్తాల వరకు పంట వచ్చును.

పశ్చిమ గోదావరి జిల్లాలో ముఖ్యంగా ఆకివీడు సమితిలో మూడు పంటల ప్రయోగం అమలు జరుపబడుతున్నది. పది సంవత్సరాలకు పూర్వం మధ్య పంటకు అనువైన వరి రకములు లేకపోవుటచే "మూడు పంటల ముచ్చట్లు"గా విలిచిపోయిన ప్రయోగం నేడు అక్టోబరులో నాటువేయుటకు అనువైన వితనాలు CR 1014, I 141. CH 45 (బోడన్ బసంగి) మరియు ఐ. ఆర్-8 వెలువడిన కారణంగా తిరిగి ప్రయత్నించబడుతున్నది. గోదావరి డెల్టాకు ఈ సంవత్సరం నీరు క్రమంగా రాకపోవుటవల్ల నాట కార్యక్రమం జులై ఆఖరు వరకు జరుగును. మూడు పంటల ప్రయోగ విస్తీర్ణములకు ఎన్ని సౌకర్యాలు కలుగచేసినప్పటికి కాలువలలో నీరు లేనందున జూన్ పదవ తారీఖునకు పూర్తి కావలసిన నాట్లు జూన్ 25 నకు గాని పూర్తి యగుటలేదు. కనుక రెండవ పైరు నాట్లు అక్టోబరు ఆఖరుకు పూర్తి కాగలవు.

ఈ పరిస్థితులలో రైతులు నిరుత్సాహపడకుండ,రెండవ పంటకు ఐ-ఆర్ 8 మునాపంటగా తీసుకోవచ్చును. నాము పంట నవంబరుఆఖరులోగా కోతకు వచ్చును.గానమరల ఐ-ఆర్8 డిసెంబరులోనాటవచ్చును,ఈదాళ్వా పైరు ఏప్రిల్ 15 లోగా కోతకు వచ్చును. దాళ్వా పైరు నాము పంటను వినియోగించుకొను. అవకాశమున్న యెడల (నీటి సదుపాయము) జూన్ మొదటి వారములో నాము పంటను కూడా పొందవచ్చును. ఈ విధంగా సంవత్సరమునకు నాలుగు పంటలు పండించి యుమారు ఎకరాకు 110 బస్తాలు (8 టన్నులు) వరకు పండించు అవకాశం కలదు. నాము పంటకు ఖర్చు చాలా తక్కువ. ఎరువులకు యుమారు రు. 50 తెగుళ్ళ మందులకు యుమారు రు. 30 మరియు సాగు ఖర్చులు రు. 50 మొత్తం 130 మాత్రం. 15 బస్తాల వరకు పండించి, రు. 600 ఆదాయం లేక రు. 470 నికరాదాయం పొందవచ్చును. ఏడు వారాలలో కాని సీజనులో ఇంత ఆదాయము వచ్చు పైరు మరేదియును లేదు. గాన భారతదేశములో వ్యవసాయ కృషిలో పేరు గాంచిన ఆంధ్ర రైతాంగం పై నాలుగు పంటల కార్యక్రమాన్ని అమలు జరిపి ఎకరాకు ఎనిమిది టన్నుల ధాన్యం పండించి దేశ ఆహార సమస్యను పరిష్కరించగలరు తగు సలహాలను స్థానిక వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రతించగలరు.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి
ఆకివీడు

సంతమాగులూరు సమితిలో నాగార్జున సాగర్ ఆయకట్టు

శ్రీ ఐ. జె. నాయుడు సందర్శన

గుంటూరు, జూన్ 30—ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనరు, రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఐ. జె. నాయుడు, గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం, నరసరావుపేట ఆర్. డి. ఓ. శ్రీ టి. జె. సాల్మన్ సంతమాగులూరు సమితి ప్రాంతంలో నాగార్జునసాగరు నీటిని వదలిన గ్రామాలను మొన్న సందర్శించి, రైతులతో చర్చలు జరిపారు.

సంతమాగులూరు ఆయకట్టుదాన్లు వరి నారు పోసుకోవడానికి ఇప్పటికే కాలాతీతమైనదని, సాగరు నీరును వెంటనే ఇవ్వించవలెనని,ఇప్పుడు చిన్నచిన్న కాల్వలకువేసిన తూములద్వార వచ్చేనీరు భూములకు సరిపోవడంలేదని, భూములను అభివృద్ధిచేసుకోవడానికి ఋణాలను ఇతోధికంగా ఇప్పించవలెనని రైతులు అధికారులను కోరారు.

సంతమాగులూరులో ఆయకట్టుదాన్లు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ ఐ. జె. నాయుడు, ఆయకట్టుదారులు సాగరు నీటిని ఉపయోగించుకోవడానికి చేసిన కృషిని అభినందించారు.

ద్రోణాదుల పంచాయతీ సర్పంచ్ శ్రీ సుబ్బారావు వందన సమర్పణం చేశారు.

నంద్యాలలో ఎస్. జి. ఓ. ల సంఘం నూతన కార్యవర్గం

నంద్యాల, జూన్ 30— స్థానిక ఎస్. జి. ఓ. లు తమ సంఘం కార్యాలయంలో మొన్న సమావేశమై ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు :

అధ్యక్షులు : శ్రీ వి. వి. రమణయ్య, సహాధ్యక్షులు : శ్రీ జి. శంకరరావు, శ్రీ ఎం. ఆర్. ఎస్. రాజు. ఉపాధ్యక్షులు: పి. వి. డి. ప్రసాదరావు, జె. గోపాలరావు, ప్రధాన కార్యదర్శి : శ్రీ టి. కృష్ణమూర్తి, కోశాధికారి : ఎస్. ఎ. బషీర్, సహాయ కార్యదర్శులు : శ్రీయుతులు వై. వి. కాశయ్య, ఎస్. జి. గౌస్‌మొదిన్, ఎ. రాజామణి, కె. వి. రమణ, పి. కాంతయ్య.

ఎన్నికలు తీవ్రస్థాయిలో జరిగాయి.

సంకరజాతి విత్తనాల ద్వారా అధికోత్పత్తి

క్రర్నూలు జిల్లాలోని యెమ్మిగనూరు పట్టణం చేనేత పరిశ్రమకు పేరుబొందింది. ఈ నాడు మరో విధంగా కూడా గణనకెక్కింది. 1965 లో సంకరజాతి వరి, జొన్న, నజ్జ మొక్కజొన్న వంగడాలను ఈ పట్టణ ప్రాంతంలో ప్రవేశపెట్టడం జరిగింది. తుంగభద్ర ప్రాజెక్టు క్రింద సాగయ్యే ఈ పట్టణంలోను, పరిసర గ్రామాలలోను. రాష్ట్రప్రభుత్వానికి చెందిన వ్యవసాయ విస్తరణ శాఖోద్యోగుల తీవ్ర కృషి ఫలితంగా, వ్యవసాయోత్పత్తి గణనీయమైన అభివృద్ధిచెందింది. రైతాంగం "అదివరలో ఎన్నడూ లేనంత" హెచ్చు పంటలను పండించుకుని, బాగుపడ్డారు.

1965_66 పెద్ద పంటకాలంలో మొట్టమొదటిసారిగా హెచ్చురాలుబడి నివ్వగల వంగడాలను ప్రవేశపెట్టడంతో ఇక్కడి వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పుకు నాంది ప్రస్తావన జరిగింది. జొన్న విషయంలో జాతీయ స్థాయి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేసినప్పుడు దాదాపు రెండున్నరయకరాలలో 6,320 కిలోగ్రాముల ఫలసాయం లభించింది.దశప్రయోగం,అక్కడి రైతాంగంలోఉత్సాహ సన్నాహాలను పురికొల్పింది. అంతకంతకు ఎక్కువ పండిన ఈ విత్తనాల మదిలో పండించిన విత్తనాల కోసం ముందుకు రాసాగారు. బసవాని అనే గ్రామంలో. మీడు వేసి ఉంటూ వచ్చిన 150 యకరాల నవిటి పర్రలో ఈ సంకర జాతి జొన్న విత్తనాలను నాటగా, యకరానికి 15,20 బస్తాల ఫలసాయం గిట్టుబాటవడం ప్రతివారినీ ఆశ్చర్యచకితులను చేసింది.

జొన్న విషయంలో ఈ సత్ఫలితాలను సాధించగానే, సంకర జాతి మొక్కజొన్న. నజ్జ. ఐ. ఆర్. 8 రకం వరి వంగడాలు వాడకంలోకి వచ్చాయి. ఈ నాడు, హెచ్చు రాలుబాడినివ్వగల ఈ వంగడాల పైరులలో ఏదో ఒకటి వేయని గ్రామం ఈ సబ్ తాలూకా మొత్తంలోనే లేదు.

ఈ రకాల విత్తనాలను వాడేందుకు పూనుకోవడం వల్ల యెమ్మిగనూరుచెందిన శ్రీ సదీ సాహెబ్‌వంటి పేద రైతులు ఎందరో బాగుపడ్డారు. అభిలభారతస్థాయి వరి పంట పోటీల్లో ఆయన మూడవ బహుమతి గెల్చుకున్నాడు. జి. బి, 24 రకం ధాన్యాన్ని యకరానికి 2,160 కిలోగ్రాములు పండించారాయన. మూడే మూడు సంవత్సరాలలో ఆయన మూడెకరాల భూమి కొనుక్కోగలిగారు. ఒకఇల్లు కట్టుకున్నారు.

ఇదేవిధంగా శ్రీ గు[illegible]ప్ప అనే రైతు, పెద్దలిచ్చిన 3 ఎకరాలకు తోడు మరో 3 ఎకరాల భూమి కొనుక్కోగలిగారు. సంకరజాతి వరి, నజ్జ, మొక్కజొన్న పైరులను సీబలెండ్ రకం పత్తిని పండించడంద్వారా ఆయన, తన ఆరెకరాల కమతంలోను సాలీనా 8 వేల రూపాయల నికరాదాయాన్ని పొందగలుగుతున్నారు.

శ్రీ రజాక్ అనే మధ్య తరగతి రైతు 3 ఎకరాల 10 సెంట్ల భూమిలో సీ బలెండ్ రకం పత్తి పండించి 12 వేల రూపాయలు గడించగలిగారు గత మూడేళ్ళలోనూ ఆయన యెమ్మిగనూరు పట్టణంలో మూడు ఇళ్లు కొనగలిగారు.

యెమ్మిగనూరులోనూ, పరిసరి గ్రామాలలోనూ ఇలాటి వారే ఇంకా ఎందరో ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం వరకు ఆశ అనేది కనబడని పరిస్థితుల్లో సంప్రదాయానుగుణమైన పద్ధతులను సమ్ముకుని అవస్థలు పడుతూండిన రైతాంగం, హెచ్చు రాలుబడినిచ్చే ఈ సంకర జాతి విత్తనాల పుణ్యమా అని తమ స్థితిగతులను అనాటి కానాడు మెరుగు పరుచు కుంటున్నారు.

పాల నురగనుంచి ఆహార పదార్థం

చిరకాలంగా వ్యర్థంగా పారవేస్తున్న జున్ను నురగను లాభదాయకంగా ఉపయోగించడానికి అమెరికాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతకుముందు ఈ పదార్థాన్ని వ్యర్థంగా పారబోయడమో, పందులకు కుడితిగానో, కొన్ని పొలాలకు ఎరువుగానో వాడుతుండేవారు. ఇప్పుడు ప్రపంచంలో ఋదార్తులకోసం చౌకగా లభ్యమయ్యే ప్రొటీను ఆహారంగా తయారు చేయబోతున్నారు.

పాలను జున్నుగా మార్చిన తరువాత మిగిలిపోయే ఈ నురగవంటి పదార్థాన్ని పిండిగా తయారుచేస్తున్నారు. ఇది ఎలాంటి ఆహారంలోనైనా కలిసి పోతుంది. దీన్ని కలిపిన ఆహారం మంచి పుష్టినిస్తుంది. చౌకగా దీన్ని తయారుచేసే పద్ధతులు కనుగొన్న తరువాత, ఈ నురగను మంచి కార్బొహైడ్రేట్ పిండిగా మార్చగల యంత్రాలు నిర్మాణమైన తరువాత దీన్ని భారీయెత్తున తయారు చేస్తారు.

అమెరికాలో జున్ను మిల్లులో ఏటా లక్షలకొలదిటన్నుల నురగ పదార్థం బయటికి వస్తుంది. దీన్ని ఎక్కడ పారవేయడమ అన్న సమస్యలో ఇంతకు ముందు ఈ మిల్లు యజమానులు సతమతమౌతుండేవారు. దీన్ని లాభదాయకమైన పదార్థంగా రూపొందించడానికి జరుగుతున్న పరిశోధన ఇటీవలనే ప్రారంభించబడినది. వివిధ శాస్త్రజ్ఞుల సమష్టి కృషి ఫలితంగా అనతి కాలంలోనే అత్యధికమైన పంటలను పండించుటకు ఈ పరిశోధనలు ఎంతగానో తోడ్పడగలవనుటలో సందేహం లేదు.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి

శ్రీ కె. రామకోటేశ్వరరావు రష్యానుంచి తిరిగి రాక

విజయవాడ, జూన్ 30 —భారత సోవియెట్ సాంస్కృతిక సంఘ ఆంధ్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కొలి రామకోటేశ్వరరావు సోవియెట్—భారత సాంస్కృతిక సంఘం ఆహ్వానాన్ని పురస్కరించుకొని సోవియెట్ యూనియన్‌లో రెండు వారాల పాటు పర్యటించి గత రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు. విజయవాడ శాఖ అధ్యక్షులు శ్రీ వి. వి. కృష్ణారావు

గ్రామాలలో నిరక్షరాస్యత

అభివృద్ధి కలాపాలతోపాటు అవసరమని కేంద్ర మంత్రి సలహా

తంజావూరు, జూన్ 30 — గ్రామాలలోని జీవన పరిస్థితుల మెరుగుదలకు కృషితోపాటు నిరక్షరాస్యతా నిర్మూలనకు కూడా ప్రయత్నాలు అవసరమని కేంద్ర మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు అన్నారు.

గ్రామాల ఆర్థికాభివృద్ధికిపై జాతీయ ఆర్థికాభివృద్ధి ఆధారపడిందని ఆయన పేర్కొన్నారు.

ఆయన తంజావూర్ అభివృద్ధిమండలి సమావేశంలో పాల్గొంటూ ఆ మాటఅన్నారు.

అభివృద్ధి ఉత్పత్తులు పరస్పర సంబంధం కలిగినవని, ఈ రెండూ వనరులతో ముడిపడి వున్నాయని డాక్టర్ రావు అన్నారు.

ఉత్పత్తి వనరుల అభివృద్ధి నిరంతర కృషిచేతనే సాధ్యమవుతుందని, అభివృద్ధి పథకాలకై కేటాయించబడిన నిధులను రక్షణావసరాలకు మరలించడంతో అభివృద్ధి పనుల నిర్వహణకు సమస్య ఏర్పడిందని ఆయన అన్నారు.

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్

నూతన అధ్యక్షులుగా శ్రీ జి. రామారావు ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30— హైదరాబాద్ ప్రెస్‌క్లబ్బుకు "ఆంధ్రజ్యోతి" రిపోర్టర్ శ్రీ జి. రామారావు నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. ప్రెస్ క్లబ్ సర్వసభ్య వార్షిక సమావేశం నేడిక్కడ జరిగింది. శ్రీ అబీద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

మిలాప్ టాయింట్ ఎడిటర్ శ్రీ ఎలా ఉద్దీన్‌హబీబ్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు.

ప్రధాన కార్యదర్శిగా డైలీ న్యూస్ ఎడిటర్ శ్రీ కె. కేశవరావు, శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (ఆంధ్రజ్యోతి) శ్రీ పి. ఎస్. నుందరం (ఆంధ్రపత్రిక) సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికైనారు.

కోశాధికారిగా శ్రీ డి. ఎస్. గుప్తా (డక్కన్ క్రానిల్) ఎన్నికయారు.

కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికయారు. శ్రీ సి. రాఘవాచారి (విశాలాంధ్ర), శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు శ్రీ పి. వెంకటేశ్వరరావు (ఆంధ్రభూమి), బి. సుదర్శనరెడ్డి (ఆంధ్ర జనత), మహమూద్ బేగ్ (వీయాసత్), అరీఫుద్దీన్ సలీం (భారత్ న్యూస్ సర్వీస్) షియోరీ (ఆంధ్ర రిపోర్టర్) మణిక్ సింగ్ వర్మ, పి. నరసింహారావు (డక్కన్ క్రానికల్).

హోటళ్ల నిర్వహణలో పనివారితో ఇబ్బంది

ప్రభుత్వం జోక్యానికి హోటల్ యజమానుల సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30— హోటళ్ళలోని పనివారందరు తమపై "మా దరతులకు ఒప్పుకొని తీరాలి" అనే నిర్బంధాలతో బెదరిస్తున్నారని హైదరాబాదు హోటల్ యజమానుల సంఘ అధ్యక్షులు శ్రీ రుస్తుం క్యానీ మెన్న హోటల్ పని వారి దృక్పథాన్ని విరసించారు.

హోటల్ పరిశ్రమను ప్రజావసర సేవగా గుర్తించి ఇందులో కలుగజేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

హోటల్ యజమానులకు తగినంత రక్షణ ఏమీ ఇవ్వనట్లయితే పరిశ్రమను మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని ఆయన అన్నారు.

ఆయన పలు ఉదాహరణ లిచ్చారు : జూన్ 23 వ తేదీన లకడీక పూల్‌లోని ఒక హోటలు పనివారు ఆకస్మికంగా బయట శక్తుల పలహాపై సమ్మె చేశారని. అందువలన పెద్దపెట్టున వండిన వంటకాలు, వడనం చెయ్యనిపి, వృధా అయినాయని సర్వస్వర్లు తాము సర్వీ చేసిన వాటికి బిల్లులైనా వ్రాయకుండా హోటళ్ళు వదలి వెళ్ళి అపారమైన నష్టం కలుగజేశారని శ్రీ క్యాని అన్నారు.

అనంతరం హోటల్ పనివారు బయటకు వచ్చి పెద్దపెట్టున ప్రదర్శనఓచ్చారని తిరిగి జూన్ 24న కూడా హోటల్ పనివారందరు పెద్దపెట్టున ఊరేగింపు జరిపి మేనేజ్‌మెంట్‌కు వ్యతిరేకంగా వినాదాలు చేసినట్టు ఆయన తెలియజేశారు.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకం

నేటి నుంచి అమలు

న్యూఢిల్లీ, జూన్ 30 — పబ్లిక్ ప్రావిడెంట్‌ఫండ్ పథకం రేపటి నుంచి అమలులోకి వస్తుంది.

స్టేట్ బ్యాంకి, దాని అనుబంధ సంస్థలు రేపటి నుంచి ప్రజల నుంచి ప్రావిడెంట్ ఫండ్‌కు చందాలను స్వీకరిస్తారు.

ఏ వ్యక్తి అయినా ఈ ఫండ్‌కు తమ పేరుతోగాని, మైనర్‌కు గార్డియన్‌గా అతని తరపున కాని ఏడాదికి రూపాయి నుంచి 15 వేల వరకు చందా చెల్లించవచ్చు.

విశాఖపట్టణం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

సేవా సమితికి 8 సీట్లు, ఫ్రంట్‌కు 4 : మిగిలినవి ఇండిపెండెంట్లు కైవసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, జూన్ 30—

విశాఖపట్నం పురపాలక సంఘ ఎన్నికల ఫలితాలపైన జరిపిన సర్వేలో ఈ క్రింది విశేషాలు తెలియ వచ్చాయి.

సిటిజన్స్ ఫ్రంట్‌కు నాలుగు సీట్లు, విశాఖ సేవా సమితికి ఎనిమిది సీట్లు లభించాయి. మిగిలినవి ఇండిపెండెంట్లకు వచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, ఎమ్.విభద్రం, లంక వెంకటేశ్వర్లు గార్ల నాయకత్వంలో సిటిజన్స్ ఫ్రంట్ స్థాపించబడింది. దీనితరపున 18 మంది అభ్యర్థులు పోటీచేయగా నలుగురే-గెలుపొందారు.

శ్రీ బి. ఆర్. నాయుడు, శ్రీ పి. ఎమ్. నాయుడుగార్ల నాయకత్వంలో ఏర్పడిన విశాఖ సేవాసమితి వారు 15 సీట్లకు పోటీ చేయగా ఎనిమిది మంది గెలుపొందారు.

షిప్‌యార్డ్ వార్డ్‌లో ఫ్రంట్ అభ్యర్థి ఓడిపోవడంపై శ్రీ పి. ఎమ్. నాయుడు వ్యాఖ్యానిస్తూ ఫ్రంట్ అభ్యర్థి అతివాద కమ్యూనిస్టుపార్టీ తరపు వారని, వీరు షిప్‌యార్డ్ ఉద్యోగుల సంఘంచేత మద్దతు పొందినారని, ఈ సంఘం కూడా అతివాద కమ్యూనిస్టు అధీనంలో వున్నదని అన్నారు.

మిగిలిన 32 సీట్లు ఇండిపెండెంట్లకు వచ్చినట్టు తెలుస్తున్నది.

గెలిచిన ఇండిపెండెంట్లలో ఏనిమిది మంది తమకు చెందినవారేనని "ఫ్రంట్" వారు చెప్పుకుంటున్నారు.

పురపాలకసంఘం అధ్యక్షుని ఎన్నిక విషయంలో తమకు ఏ విధమైన పూర్వాభిప్రాయం లేదని సేవాసమితి అధ్యక్షులు శ్రీ బి. ఆర్. నాయుడు అంటూ, సేవాసమితి పదవీవ్యామోహంతోలేదని అయితే అవసరం వచ్చినపుడు ఆ బాధ్యతను స్వీకరించడానికి వెనుకాడదని ఆయన అన్నారు.

విశాఖ సేవా సమితి కార్యనిర్వాహక వర్గంవారు ఈ రాత్రికి సమావేశమవుతారు.

నిన్న రాత్రి ప్రకటించబడిన ఇరవై అయిదు స్థానాల ఫలితాలు ఈ విధంగా వున్నాయి.

18 వ వార్డుకు నిటింగ్ మెంబర్ శ్రీఎస్. సూర్యారావు. 19 వ వార్డుకు శ్రీ ఎస్. అప్పారావు, 20 వ వార్డుకు శ్రీ పి. పుల్లయ్య. 21 వ వార్డుకు శ్రీ ఓ. చిన్నయ్య, డాక్టర్ జోగులాంబ 22 వ వార్డుకు, 23 వ వార్డుకు శ్రీ కె. అప్పలనరసమ్మ 24 వ వార్డుకు శ్రీ డి. శోకరాజు 25 వ వార్డుకు శ్రీ సైద్యా అత్తిరాజు. 26 వ వార్డు రిజర్వుడుకు ప్రస్తుత వైర్మన్ శ్రీ టి. ఎస్. ఎస్. రాజు 26 వ వార్డుకు (రిజర్వుడు) శ్రీ ఎస్. అల్వార్‌దాస్, శ్రీ గుడివాడ అప్పలస్వామి, 27 వ వార్డు, 29 వ వార్డుకు శ్రీ డి. ఎస్. రెడ్డి, 30 వ వార్డుకు అబ్దుల్ రహమాన్. 31 వ వార్డుకు శ్రీ కె. అప్పలరెడ్డి ఎన్నికైనారు.

స్టెరిలైజేషన్ కార్యక్రమం

ఈ సంవత్సరం రెట్టింపు చేయాలని కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 30— 1968-69 సంవత్సరంలో, లోగడ సంవత్సరాలకంటే ఎక్కువ మందికి స్టెరిలైజేషన్ చేయించాలని రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం ఆదేశాలు పంపింది.

ఇద్దరు లేక ముగ్గురు పిల్లలున్న దంపతులకు స్టెరిలైజేషన్ చేయించుకోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి ఆ ఉత్తర్వులలో కేంద్ర ఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖ తెలియజేసింది.

దేశంలో పిల్లలను కనే వయస్సులో ఉన్న తొమ్మిదికోట్ల మంది దంపతులలోనూ, సుమారు ఐదు లేక అయిదున్నరకోట్ల మంది ఇద్దరు, ముగ్గురు పిల్లలు కలవారేనని, వీరి విషయంలో కుటుంబనియంత్రణ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్ తెలియజేశారు.

మిగిలినవారు లూప్‌లుగాని, ఇతర గర్భ నిరోధక పద్ధతులనుగాని అమలుపరించి వచ్చునన్నారు.

సంతాన నిరోధక శస్త్ర చికిత్సలను తిరిగి సంతానోత్పత్తికి వీలుగా శస్త్ర చికిత్సలు చేయడానికిగాను దేశంలో 43 పెద్ద కేంద్రాలలో ఏర్పాటు చేశారని, అర్హతగల కేసులలో ఈ శస్త్ర చికిత్సలకు వీలు కలిగిస్తారని కూడా ఆయన తెలియజేశారు. ఈ శస్త్ర చికిత్సలు చేయడంలో ఎక్కువ మంది డాక్టర్లకు శిక్షణ ఇచ్చి, కేంద్రాలను ఎక్కువగా నెలకొల్పాలని కోరారు.

విశాఖలో సన్మాన సభ

విశాఖపట్నం, జూన్ 30 — యునైటెడ్ ఆర్టిస్ట్స్ ఆర్గనైజేషన్ నృత్య కళాకారుల అరవ వార్షికోత్సవం సందర్భంగా వచ్చే నెల 28వ తేదీన టౌన్‌హాల్‌లో కుమారి రాజీ శ్రీమతి లక్ష్మీరావ్, శ్రీ పి. వి. వెంకట రామయ్య, భార్యాభర్త శ్రీ కోరాడ వరసింహారావుకు సన్మానం జరపడానికి నిశ్చయించారు.

బీహార్‌లో రాష్ట్రపతి పాలన

ప్రెసిడెంట్ ఉత్తర్వు వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 30— (బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వుకు సంబంధించిన వార్తను అందినంతవరకు "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రచురించింది. మిగిలిన వివరాలను ఈ దిగువ పొందుపరుస్తున్నాము.

—ఎడిటర్)

నేటి మధ్యాహ్నం జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు.

భవిష్యత్తులో రాష్ట్ర పరిపాలన విషయమై గవర్నర్ శ్రీ కనుంగో చేసిన సిఫారసులను పూర్తిగా ఆమోదించాలని మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించిన పిమ్మట నిర్ణయించింది.

రాజ్యాంగంలోని నిబంధనలు అమలు జరగడానికి వీలు లేనంతగా బీహార్‌లో పరిస్థితి అధ్వాన్నమైనట్టు గవర్నర్ సూచించిన అభిప్రాయంతో మంత్రివర్గం పూర్తిగా ఏకీభవించింది.

శాసన సభ్యులు తరచుగా పార్టీలను ఫిరాయిస్తుండడంవల్ల, పార్టీల పరిస్థితి అనిశ్చితంగా మారినదని, ఏ రాజకీయ ఏకకంఠాన్ని సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయజాలదని, అందువల్ల మధ్యంతర ఎన్నికలు జరపడమే ఉత్తమ మార్గమని గవర్నరుచేసిన సూచనను కూడా మంత్రివర్గం ఆమోదించింది.

ప్రభుత్వ నిధుల వ్యయానికి అనుమతి

రాష్ట్రపతిపాలన విధినుంచి డబ్బు ఖర్చు చేయడానికి కూడా అధికారమిచ్చే ఒక ఉత్తర్వును మంత్రివర్గం ఆమోదం మేరకు జారీ చేయడం జరిగింది.

అసెంబ్లీ అప్రోప్రిఏషన్ బిల్లులను ఆమోదించ వీలులేనందున 357 (బి) (సి) ఆర్టికల్ క్రింద ఈ ఉత్తర్వును జారీచేయవలసి వచ్చింది.

రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగల స్థితిలో కాంగ్రెసుపార్టీ వున్నదని. అందువల్ల అసెంబ్లీని రద్దు చేయకుండా కొంతకాలం పాటు సస్పెండ్ చేయాలని కేంద్ర నాయకులను ఒప్పించడానికి బీహార్ కాంగ్రెసు నాయకులు శ్రీ ఎమ్.పి. సిన్హా నాయకత్వాన విఫలయత్నం చేసిన పిమ్మట, రాష్ట్రపతి పాలన విధింపుకు సంబంధించిన ప్రకటన వెలువడింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీనగర్ నుంచి తిరిగి వచ్చినవెంటనే పాలం విమానాశ్రయం వద్ద ఆమెను శ్రీ సిన్హా, ఆయన పార్టీ అనుచరులు కలుసుకొన్నారు. అంతకు ముందుగా ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌ని, హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను వారు కలుసుకొన్నారు.

బీహార్ పరిపాలనా బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం స్వీకరించడం జరగాలనే దృఢ విశ్వాసానికి కేంద్ర మంత్రులందరు వచ్చినట్టు, నేడు గంట సేపు మాత్రమే జరిగిన మంత్రివర్గ సమావేశం వల్ల వెల్లడైనది.

రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర నాయకులు నిర్ణయించడానికి అనేక కారణాలున్నవి.

జనరల్ ఎన్నికల తరువాత 15 నెలల కాలంలో మూడు మంత్రివర్గాలు పతనం చెందడం ఫలితంగా రాష్ట్ర పరిపాలనలో అనిశ్చిత పరిస్థితి ఏర్పడడం ప్రధాన కారణం.

రెండవది, ఎన్నికల తరువాత పార్టీల ఫిరాయింపు పరిపాటి కావడంతో శోషిత్‌దళ్, లోకతాంత్రిక్ కాంగ్రెస్ దళ్ వంటి అనిశ్చితమైన పార్టీలు ఏర్పడగం. ఇంతవరకు 85 మంది శాసనసభ్యులు పార్టీలు మారడం, కనీసం రెండుసార్లు పార్టీలు మారడం సంభవించింది. వారిలో కొందరు నాలుగు. అయిదు సార్లుకూడా పార్టీలు మార్చడం జరిగింది.

ఫలితంగా రాష్ట్రంలో వివిధ పార్టీల పరిస్థితి అనిశ్చితంగా మారడంతో రాష్ట్రపతి పాలన విధించి, మధ్యంతర ఎన్నికలు నిర్వహించడం శ్రేయస్కరమని మంత్రి వర్గం నిర్ణయించింది.

శ్రీ మహేష్ ప్రసాద్ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 29— రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ గణనీయమైన మెజారిటీతో విజయం పొందగలదని తాము ప్రగాఢంగా విశ్వసిస్తున్నట్టు, రద్దుచేయబడిన బీహార్ అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ మహేష్ ప్రసాద్ సిన్హా నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వివరించారు.

అబ్దుల్లా ప్రకటనపై కాశ్మీర్ నాయకుల ఆగ్రహావేశాలు

జమ్మూ, జూన్ 30— కాశ్మీర్ మరియు సంవత్సరాలపాటు సమితి పాలనలో వుంచాలని షేక్ అబ్దుల్లా చేసిన ప్రకటనను కాశ్మీర్‌లో వివిధ రాజకీయ పక్షాలవారు తీవ్రంగా విమర్శించారు.

గత బుధవారం నాడు "డెయిలీ టెలిగ్రాఫ్" విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్దుల్లా మాట్లాడుతూ 1953లో సర్ ఒవెన్ డిక్సిన్ కాశ్మీర్‌ను అయిదు సంవత్సరాల పాటు సమితి పాలనలో వుంచాలని సూచించారని, ఆ సూచనను అమలుజరపాలని అన్నారు.

అబ్దుల్లా సూచన ఇండియన్ యూనియన్ నుంచి కాశ్మీర్‌ను వేరు చేయాలన్న దురుద్దేశంతో కూడినదని వారు విమర్శించారు.

అబ్దుల్లా ఇంటర్వ్యూ "ఉత్తచెత" అని జనసంఘం నాయకుడు శ్రీ ప్రేమ్ నాథ్ డోగ్రా పేర్కొన్నారు.

అబ్దుల్లా వాదనను ఆత్మగౌరవంకల ఏ భారతీయుడు సహింపబోడని, రాష్ట్ర రాజకీయాలలో ఆయనవతనానికి ఇది నాంది కాగలదని డోగ్రా చెప్పారు.

డిక్సన్ పథకాన్ని ఇండియా ఏనాడో తిరస్కరించినదని, దాన్నిగురించి పునరాలోచించే సమస్యలేదని జనసంఘం నాయకుడు స్పష్టం చేశారు.

కాశ్మీర్‌లోయలో అయిదేళ్ళపాటు సమితి పాలన వుండాలన్న షేక్ సూచన అవరణ సాధ్యంమైనది కాదని "జమ్మూ అటానమి ఫోరం" ఒక తీర్మానంలో ఏకగ్రీవంగా ఖండించింది.

చిలకలూరిపేట, జూన్ 30 — పట్టణంలో అక్రమణలు అధికమయాయి. అక్రమణల తొలగింపుకు కార్యదర్శి చేస్తున్న కృషి ఫలించడంలేదని తెలుస్తున్నది.

ఇద్దరు పిల్లలను సజీవంగా దహనం చేసిన తల్లి

తుదకు తానుకూడా అగ్నిజ్వాలలకు ఆహుతైన విషాద సంఘటన

రాజ్‌కోట, జూన్ 29— ఒక తల్లి ఎనిమిది నెలలు, అయిదేళ్ళ వయస్సుగల తన ఇద్దరు పిల్లలను సజీవంగా దహనంచేసి, తరువాత తనంతతానే నిప్పు అంటించుకుని, అగ్నిజ్వాలలకు ఆహుతైన ఉదంతం ఒకటి నేడు తెలియవచ్చింది.

ఈ విషాదసంఘటన అమెర్లిజిల్లాలోని గానన్ గ్రామంలో జరిగింది. తల్లి, పిల్లలు వెంటనే మరణించారు.

గృహ సంబంధమైన బాధలవల్ల ఆమె జీవితంపై విరక్తిచెంది. తన ఇద్దరు కుమారులపై కిరోసిన్‌పోసి నిప్పు అంటించి, తరువాత తాను కూడా అగ్నిజ్వాలలకు ఆహుతయింది.

(యు. ఎన్. ఐ.)

లండన్, జూన్ 30— ప్రఖ్యాత నటి మీనా కుమారి ఇక్కడ కోలుకుంటున్నది.

గత ఆదివారంనాడు ఆమె బొంబాయి నుంచి ఇక్కడకు వైద్యంకోసం వచ్చింది. ఆమెకు "కామెర్లు" అని అనుమానం.

రివర్‌హూల్ రోడ్‌లో వున్న ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నది. ఆమె పరిస్థితి బాగానే వున్నదని ఆస్పత్రి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కేంద్రం ఆధ్వర్యంలో కోపరేటివ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపన

న్యూఢిల్లీ, జూన్ 30—

ఎగుమతులకై ఉద్దేశింపబడిన వస్తువుల ఉత్పత్తి చేసే కోఆపరేటివ్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద నిర్మించాలని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ తలపెట్టినట్టు అధికార రీత్యా తెలిసింది.

ఆ యూనిట్స్‌లో సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్, హైడ్రోజెనిషేషన్ ప్లాంట్స్, తవుడు నూనెతయారు చేసే యూనిట్స్, పట్టు, కూరగాయల ప్రాసెసింగ్ యూనిట్స్ ఉంటాయి.

ఈ పథకం క్రింద ఎగుమతి చేసేందుకు ఉద్దేశింపబడిన వ్యవసాయ ప్రాసెసింగ్ యూనిట్స్ నిర్మాణానికి సహకార సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాంటుగా ఇచ్చిన మొత్తానికి సమానంగా కేంద్రం సహాయం ఉంటుంది.

ఈలోగా సహకార సంస్థలకు కేంద్రం ఇచ్చే సహాయ పద్ధతిని మంత్రిత్వ శాఖ ఇటీవల పునర్నిర్ణయించింది.

త్వరగా పెరిగే వంటచెరకు చెట్లు

కేంద్రప్రభుత్వ పథకం

న్యూఢిల్లీ, జూన్ 30 — త్వరగా పెరిగే వంట చెరకు చెట్లను గ్రామీణ ప్రాంతంలో పెంచేందుకు పెద్దఎత్తు కార్యక్రమాన్ని నర్సరీ ప్రణాళికలో చేపట్టాలని నిపుణుల అధికార కమిటీ సూచించింది. విలువైన అవుపేడను ఎరువుగా ఉపయోగించేందుకు ఆదాచేసే పథకంలో ఇది భాగంగా ఉంటుందని కూడా ఆ కమిటీ సూచించింది.

ఈ కమిటీని ప్రణాళికా సంఘం నియమించింది.

1962-63 సంవత్సరంలో దేశంలో ఉత్పత్తి అయిన అవుపేడలో 25 శాతం వంటచెరకుగా ఉపయోగించినట్టు ఆ కమిటీ అంచనా వేసింది. 1970-71 సంవత్సరం నాటికి అది 83 శాతానికి పెరగవచ్చునని కూడా ఆ కమిటీ సూచించింది.

వ్యవసాయ శాఖ తయారుచేసిన అడవులు-వంట చెరకు లోటుల పథకం, కేంద్ర ప్రభుత్వ పథకం కింద చేపట్టాలని, అందుకయ్యే ఖర్చునంతటిని కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లద్వారా భరించాలని కూడా ఆ కమిటీ సూచించింది.

డాక్టర్ ఫిలిప్ బెయిల్‌బర్గ్ పరిస్థితి సంతృప్తికరం

కేప్‌టౌన్, జూన్ 30—డాక్టర్ ఫిలిప్‌బెయిల్‌బర్గ్ పరిస్థితి నిన్న సంతృప్తికరంగా ఉంది. గుండెమార్పిడి జరిగిన వారిలో దీర్ఘకాలం బ్రతికిన వ్యక్తి ఈయన. ఈ సమాచారాన్ని ఆయనభార్య తెలియ జేసింది.

ఆయన ప్రస్తుతం గ్రూటెషుర్ ఆస్పత్రిలో ఉన్నారు.

ఆయనకు జనవరి 2వ తేదీన గుండె మార్పిడి చేశారు. తిరిగి జబ్బుచేయడంతో ఆయనను ఈనెల మొదట్లో ఆస్పత్రిలో చేర్చారు.

భారత భూభాగాన్ని సుందరవంతం చేయండి

వనమహోత్సవం సందర్భంగా ప్రజలకు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 30— భారత భూభాగాన్ని ఆకుపచ్చగాను, భాగ్యవంతంగాను, మరింత అందంగాను చేయాలని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

వనమహోత్సవ పన మహోత్సవ ఉత్సవాల సందర్భంగా ఒక సందేశం పంపిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలు రేపు ప్రారంభమవుతాయి.

భారతీయ ఆర్థిక విధానంలో చెట్టు ప్రధాన పాత్ర వహించిందని, "పశువులకు మేత, వంటచెరకు, కలప, మంచి బలవర్థకమైన పండ్లు అని ఇస్తున్నాయి" అని కూడా ఆయన చెప్పారు.

చెట్ల నుంచి లభించే ఈ బహుమతులే గాక, "ఇతరం కూడా ఉన్నాయి. గాలిని శుభ్రపరుస్తాయి. వాతావరణాన్ని సమంగా ఉంచడంలోను, కోతపడకుండా భూమిని కాపాడడంలోను, వాగుల నదుల, ప్రవాహాలను క్రమబద్ధం చేయడంలోను అవి రోష్ట దశాయి" అని కూడా ఆయన చెప్పారు.

ఘాటిండా కోర్టు ఆవరణలో దారుణ హత్య

ఘాటిండా, జూన్ 30 — ఇక్కడ కోర్టు ఆవరణలో నిన్న దారుణమైన హత్య జరిగింది, అయిదుగురు గ్రామస్థులు హత్యాపేరం సందర్భంగా నిన్న ఇక్కడకు వచ్చిన సందర్భంలో ప్రత్యర్థులపై. ఈ కాల్పులు జరిపినట్టు పోలీసువర్గాలు తెలియజేశాయి.

ఈ కాల్పులలో కళ్యాణుక్ గ్రామానికి చెందిన ధీరసింగ్ అనే అతను చనిపోయాడు. దుండగులలో ఒకడు సింగ్ తలను తనవద్దనున్న బాకుతో కోసివేశాడు.

సింగ్ తండ్రి, మేనమామలకు కూడా తుపాకిగుళ్ళ దెబ్బలు తగిలాయి.

ఆ దుండగులలో సుమారు గంటన్నర సేపు తుపాకులతో పోరాటం జరిపిన తరువాత పోలీసులు నలుగురిని అరెస్టు చేయగలిగారు. మిగిలిన ఇద్దరు పారిపోయారు.

గుంటూరు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు :

మొత్తం 36 స్థానాలలో 14 ప్రజా సమితి కైవసం

ఫ్రంట్‌కు 12, ఇండిపెండెంట్లకు 10: పలువురు పుర ప్రముఖుల ఓటమి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, జూన్ 29—

పట్టణ మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేటి సాయంత్రంతో పూర్తి అయింది. మొత్తం 30 వార్డుల నుంచి 36 మంది సభ్యులు ఎన్నిక కావడం జరిగింది. ఇందులో ప్రజా సమితికి 14 లభించగా, సిటిజెన్స్ ఫ్రంట్‌కు 12 స్థానాలు లభించాయి ఇండిపెండెంట్లు 10 స్థానాలను కైవసం చేసుకొన్నారు.

ఇంతవరకు కౌన్సిల్‌లో ఒక్క స్థానం కూడా లేని జనసంఘానికి ప్రజా సమితితో కలసి పోటీలో దిగినందున రెండు స్థానాలు లభించినవి.

ఫ్రంట్‌లోని ప్రముఖ సభ్యులు శ్రీయుతులు చావలి సూర్యనారాయణ, ఎమ్. ఎ. సలాం, తెల్లాకుల కోటేశ్వరరావులు, ఇండిపెండెంటుగా పోటీచేసిన మునిసిపల్‌కౌన్సిల్ మాజీ చైర్మన్ డాక్టర్ రావూరి వెంకటసుబ్బారావు, కమ్యూనిస్టు నాయకుడు జొన్నలగడ్డ బోషి, వీరంతా ఈ ఎన్నికలలో ఓడిపోయారు.

ఫ్రంట్‌కు తక్కువ స్థానాలు వచ్చినప్పటికీ ఇండిపెండెంట్ల సహకారంతో శాసన సభ్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య తిరిగి చైర్మన్‌గా ఎన్నిక కావచ్చునని భావిస్తున్నారు.

ఈదిగువనివిచ్చిన వార్డులలో క్రింది అభ్యర్థులు ఎన్నికైనట్టు ప్రకటించారు:

24 వ వార్డు: మహ్మద్ అమీన్ (ఇండి) 1358, తెల్లాకుల కోటేశ్వరరావు (ఫ్రంట్) 1209. డి. సుబ్బారావు (ఇండి) 98.

25 వ వార్డు: (జనరల్) మద్ది బసవరాజు (సమితి. పట్టణ జనసంఘం అధ్యక్షులు) 1786. రావూరి వెంకట సుబ్బారావు (ఇండి) 1113, నూనె వెంకటేశ్వరరావు (ఇండి) 183, కె. చిన చలమయ్య 13, పచ్చిపులుసు సాంబశివరావు 16.

శ్రీం రిజర్వుడ్: గార్లపాటి అనసూయ (సమితి) 1967, పోలిశెట్టి అనసూయమ్మ 1110, ఎం. ప్రమీల 27.

26 వ వార్డు: కొత్తనూసు వెంకటేశ్వర్లు (ఇండి) 859, వెంగళరావూడి శ్రీరామ జగన్మోహనరావు (ఫ్రంట్) 758, వై. శేషావతారం (సమిల) 738, పోలిశెట్టి వెంకట నరసింహారావు 7. దామరాజు పుండరీకోక్షుడు 13, పప్పు అంకమ్మ 10, పోలిశెట్టి వెంకటేశ్వరరావు 31, రతన్‌లాల్‌జోషి 1.

27 వ వార్డు: వై. వెంకట నారాయణ (సమితి) 1 93, వెంగళశెట్టి శంకరయ్య (ఫ్రంట్) 946. ఎమ్. అత్తసిరరావు 636, గుడివాడ మస్తాన్‌రావు 248.

28 వ వార్డు: ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

29 వ వార్డు: మాదల వెంకట సుబ్బారావు (ఫ్రంట్) 696. పలపర్ల షాలంరాజు (ఇండి) 621. చల్లమాడి సీతారామయ్య (సమితి) 409.

30 వ వార్డు: కోట వెంకటేశ్వర్లు (సమితి) 1826, వై. సుబ్బారావు (ఫ్రంట్) 842, సి.హెచ్. వందనం (ఇండి) 982, వై. శేషగిరిరావు 199.

బంగారం కంట్రోల్ ఆర్డినెన్స్

రాష్ట్రపతిచే జారీ

న్యూఢిల్లీ, జూన్ 29—బంగారం కంట్రోల్‌కు సంబంధించిన ఆర్డినెన్స్‌ను నేడు రాష్ట్రపతి జారీచేశారు.

వచ్చే నెల పదవ తేదీన బంగారం కంట్రోల్ ఉత్తర్వు, ఇతర నిబంధనల గడువు పూర్తికాగలదు. అత్యయిక పరిస్థితి రద్దు దృష్ట్యా ఈ స్థితి ఏర్పడింది.

లోగడ చట్టంలోని నిబంధనలు దాదాపు మార్పులేకుండా ఆర్డినెన్సులో పొందుపరచినప్పటికి అందు బంగారు నాణాలను పరస్పరం మార్చిడికి లేదా బహుమతిగా ఇవ్వడానికి అవకాశం ఏర్పడింది.

అయితే బంగారు నాణాల అమ్మకం, కొనుగోలుపై ఆంక్ష కొనసాగుతుంది.

శ్రీ దినేశ్ సింగ్ బెల్‌గ్రేడ్ రాక

బెల్‌గ్రేడ్, జూన్ 29—ఇండియా వాణిజ్య శాఖమంత్రి శ్రీ దినేశ్ సింగ్ నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

ఇక్కడ వుండే అయిదు రోజులలో ఇండియా, యుగోస్లావియాల మధ్య వాణిజ్యం పెంపుదలను గురించి ఆయన సంప్రతింపులు జరుపుతారు.

ఢిల్లీలో తొలకరి జల్లులు

న్యూఢిల్లీ, జూన్ 29—రాజధానిలో నిన్న సాయంత్రం తొలకరిజల్లులు పడ్డాయి. వేసవి తాపం తగ్గింది. ఇందువలన తొమ్మిది డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణం తగ్గిందని, ఇది ఇంకా రెండు వందల మైళ్ళ దూరంలో వున్న నైరుతి రుతుపవనాలకు ప్రతీకారి వంటిదని వాతావరణ శాఖ పేర్కొన్నది.

విశాఖ మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం వాయిదా

కోరమాండల్ ఫర్టిలైజర్స్ వ్యవహారంలో రగడ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, జూన్ 30— కోరమాండల్ ఫర్ట

టి. ఎస్. ఎల్. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 30— గత మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన టి.ఎస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షలలో (ఇంటిగ్రేటెడ్ సెకండరీగ్రేడ్ కోర్సు తప్ప, ఒకటి, రెండు సంవత్సరాల కోర్సు) ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టర్డు నంబర్లను ఈ దిగువ ప్రచురిస్తున్నాము. (ఇంటెగ్రేటెడ్ సెకండరీ గ్రేడ్ రెగ్యులర్, ప్రయివేట్ అభ్యర్థుల పరీక్షా ఫలితాలు తరువాత ప్రచురించబడుతాయి.)

ఎలిమెంటరీ గ్రేడ్ (ఇంటెగ్రేటెడ్ స్కీము, సిలబస్)

7666 71 77 79 80 84 86 92 94 95. 7700 నుంచి 05 07 నుంచి 10 12 14 నుంచి 16 18 20 నుంచి 22 24 26 30 32 నుంచి 37 39 నుంచి 43 48 53 55 56 59 నుంచి 61 64 నుంచి 66 73 76 77 83 85 91 98 7801 నుంచి 03 07 08 10 నుంచి 12 17 19 30 76 79 80 85 86 నుంచి 88 90 91 95 96 98 7901 02 08 09 14 నుంచి 24 26 నుంచి 42 45 46 48 49 51 నుంచి 54 58 59 61 నుంచి 63 66 67 69 71 నుంచి 73 75 77 నుంచి 79 82 నుంచి 85 86 88 నుంచి 98.

8000 01 03 నుంచి 16 25 27 28 30 32 33 35 నుంచి 40 43 నుంచి 45 49 51 నుంచి 53 55 నుంచి 57 63 64 66 నుంచి 90 8100 02 నుంచి 17 19 నుంచి 28 31 34 35 37 38 45 47 48 50 52 53 58 59 66 67 70 నుంచి 72 78 82 నుంచి 84 86 88 నుంచి 90 92 94 నుంచి 99 8200 నుంచి 13 15 నుంచి 24 25 నుంచి 42 46 65 72 నుంచి 99 8300 నుంచి 20 23 27 30 34 37 నుంచి 40 42 43 45 49 50 57 64 నుంచి 73 75 నుంచి 82 84 85 87 నుంచి 90 92 నుంచి 95 97 98 8401 03 నుంచి 05 09 10 16 17 23 28 34 49 54 55 59 61 66 70 71 76 85 88నుంచి99 8500 నుంచి 07 12 13 15 నుంచి 19 22 నుంచి 25 27 31 నుంచి 36 39 45 నుంచి 48 50 51 53 నుంచి 58 60 62 64 66 67 70 నుంచి 73 75 77 79 81 నుంచి 84 87 88 90 91 93 99 8603 నుంచి 06 08 నుంచి 24 26 నుంచి 29 31 నుంచి 36 39 నుంచి 44 49 50 52 54 62 నుంచి 70 72 నుంచి 84 86 నుంచి 95 97 98 99 8700 నుంచి 06 08 నుంచి 11 13 14 15 17 18 19 22 నుంచి 30 32 33 35 నుంచి 45 47 48 50 51 52 53 55 56 57 59 నుంచి 64 66 68 71 నుంచి 78 80 81 82 84 87 90 నుంచి 98 8800 01 03 05 07 15 16 21 22 32 నుంచి 38 45 46 47 48 50 61 63 64 65 67 68 69 71 74 75 77 78 79 81 82 84 85 86 88 90 91 92 98 8900 03 05 06 08 12 20 21 25

ఒల్డునాన్ బేసిక్ సెకండరీ గ్రేడ్ (రెండేళ్ల కోర్సు). 8926 27 30 34 36 నుంచి 39 43 53 56 59 71 76 82 92 93 97 98 9000

9002 03 06 నుంచి 16 18 19 21 23 26 నుంచి 28 29 బి. 30 నుంచి 35 37 నుంచి 41 43 45 47 49 53 55 నుంచి 58 60 62 నుంచి 64 66 నుంచి 70 72 నుంచి 74 76 నుంచి 78 80 82 నుంచి 88 90 91 94 97 98 9104 నుంచి 12 14 నుంచి 16 18 నుంచి 20 22 23 25 27 28 30 నుంచి 32 34 నుంచి 36 38 నుంచి 40 42 నుంచి 47 50 51 54 58 62 నుంచి 65 67 నుంచి 77 79 07 నుంచి 10 15 16 30 32 నుంచి 38 40 నుంచి 46 48 50 51 52 54 55 57 నుంచి 61 63 నుంచి 67 70 71 95 నుంచి 1200

1201 నుంచి 05 07 నుంచి 15 17 నుంచి 19 21 22 24 28 నుంచి 33 35నుంచి 40 42 43 45 47 నుంచి 51 మరియు 1253.

ఎలిమెంటరీ గ్రేడ్ బేసిక్ ట్రెయినింగ్ పరీక్షలు (ఏప్రిల్-1968) (ఒక సంవత్సరం కోర్సు-తెలంగాణా కరికులం)

1 నుంచి 4 6 నుంచి 12 15 17 18 20 నుంచి 22 24 నుంచి 29 31 32 35 నుంచి 43 45 నుంచి 47 49 57 59 61 నుంచి 68 73 76 78 82 85 నుంచి 91 94 98 100 నుంచి 05 07 09 12 నుంచి 14 22 నుంచి 34 37 నుంచి 44 48 49 53 59 60 64 66 నుంచి 68 70 నుంచి 78 80 నుంచి 99 200 02 03 04 06 08 09 15 17 18 24 25 26 28 29 30 32 నుంచి 35 37 39 40 42 43 45 46 48 49 52 55 56 57 62 63 65 66 68 71.

(గ్రూపు ప్యాసుల జాబితాలను ఆయా ట్రెయినింగ్ స్కూల్సు అధిపతులకు, జిల్లాల విద్యా శాఖాధికారులకు పంపడమైనది, సమాచారం కావలసినవారు వారిని కలుసుకోవచ్చు)

అక్రమ పద్ధతులకు పాల్పడినందున ఈ క్రింది నంబర్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడ్డాయి.

7772 8889 8980 10037.

హిందూపూర్, థానంలోని గవర్నమెంటు ట్రెయినింగ్ స్కూల్సులో, అన్ని గ్రేడ్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడ్డాయి.

ఎన్. జి. బి. టి. ఒక సంవత్సరం కోర్సు-తెలంగాణా కరికులం కింద (అక్రమ పద్ధతులు)

213 14 15 19 నుంచి 24 26 నుంచి 29 31 32 34 నుంచి 40 42 నుంచి 48 50 52 నుంచి 60 63 64 65 68 70 నుంచి 79 82 83 84 86 87 88 90 92 నుంచి 95 97 నుంచి 305 07 09 నుంచి 13 16 17 19 20 22 23 24 26 29 నుంచి 32 35 నుంచి 55 57 60 535 36 744 48 49 56 61 75 77 81 82 1100 01 04 11 12 నుంచి14 17 నుంచి 19 21 22 27 28

కొన్ని అభ్యంతరాలవల్ల ఈ కింది నెంబర్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడ్డాయి. అభ్యంతరాలు తొలగినప్పుడు వాటి ఫలితాలు ప్రకటించబడతాయి. 7669 75 729 45 46 47 52 54 78 823 24 27 31 నుంచి 75 77 78 81 82 84 93.ఎ 813 43

8021.ఎ 21.బి 24 29 42 48 50 54 58 59 60 62 118 40 44.ఎ 68 250 322 44 411 24.ఎ 478 82 87 568 69 74 89 96 97 607 630 38 53 56 57 58 59 61 746 49 70 89 808 14 28 30 43 44 52 72 87 89 94 909 917 69 70 79 80 91

9036 44 59 79 95 99 155 59 224 25 31 46 318 45 52 55 454 488 538 611 56 60 నుంచి 97 719.ఎ 41 97 816 43 47 61 62 91 907 17 29 29.ఎ 40 41 45 52 53 54

10009 14 27.ఎ 61 63 70 77 78 106 213 30 679 81 709 11 12 16 24 30 47 48 57 60 64 86 90 92 95 813

ఎన్. జి. బి. టి. ఒక సంవత్సరం కోర్సు (తెలంగాణా ప్రాంతం)

64 86 118 20-A 20-B 24 29 64 66 69 77 79 80 83 327 64 65 67 75 80 84 86 91 92 93 94 400 01 02 06 16 35 39 46 50 64 66 73 78 93 94 513 15 నుంచి 28 42 నుంచి 52 71 నుంచి 76 78 83 601 06 10 13 42 49 79 91 736 40 54 59 67 73 76 80 82 నుంచి 87 92 801 03 08 19 23 27 29 35 36 38 39 52 64 75 76 77 93 94 906 12 24 42 44 నుంచి 53 55 నుంచి 59 61 84 నుంచి 95 87 88 96 1011 33 52 53 60 106 13 20నుంచి 29 39 47 49 53 56 62 68 69 72నుంచి 92 223 27 34 44 52.

ఇ. జి. బి. టి. ఒక సంవత్సరం కోర్సు తెలంగాణా ప్రాంతం

58 69 70 71 72 74 75 77 79 80 83 93 95 96 110 11 20 36 207 36 54 64.

సీనియర్ బేసిక్ గ్రేడ్

9409 నుంచి 17 24 నుంచి 27 29 నుంచి 34 37 నుంచి 40 47 48 53 55 60 62 64 66 67 68 69 72 నుంచి 76 78 79 80 83 86 91 92 93 94 99 500 501 03 04 05 07 09 నుంచి 12 14 16 18 నుంచి 25 25.ఎ 26.బి 29 31 32 34 35 41 42 44 47 నుంచి 51 53 56 57 58 65 67 76 నుండి 80 88 89 93 94 95 97 98 602 03 05 06 19 22 23 25 28 29 31 40 41 48 55 59 200 02 03 04 06 08 09 15 17 18 24 25 26 28 29 30 32 నుంచి 35 37 39 40 42 43 45 46 48 49 52 55 56 57 62 63 65 66 68 71.

(గ్రూపు ప్యాసుల జాబితాలను ఆయా ట్రెయినింగ్ స్కూల్సు అధిపతులకు, జిల్లాల విద్యా శాఖాధికారులకు పంపడమైనది, సమాచారం కావలసినవారు వారిని కలుసుకోవచ్చు)

అక్రమ పద్ధతులకు పాల్పడినందున ఈ క్రింది నంబర్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడ్డాయి.

7772 8889 8980 10037.

హిందూపూర్, థానంలోని గవర్నమెంటు ట్రెయినింగ్ స్కూల్సులో, అన్ని గ్రేడ్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడ్డాయి.

ఎన్. జి. బి. టి. ఒక సంవత్సరం కోర్సు-తెలంగాణా కరికులం కింద

(అక్రమ పద్ధతులు)

213 14 15 19 నుంచి 24 26 నుంచి 29 31 32 34 నుంచి 40 42 నుంచి 48 50 52 నుంచి 60 63 64 65 68 70 నుంచి 79 82 83 84 86 87 88 90 92 నుంచి 95 97 నుంచి 305 07 09 నుంచి 13 16 17 19 20 22 23 24 26 29 నుంచి 32 35 నుంచి 55 57 60 535 36 744 48 49 56 61 75 77 81 82 1100 01 04 11 12 నుంచి14 17 నుంచి 19 21 22 27 28

కొన్ని అభ్యంతరాలవల్ల ఈ కింది నెంబర్ల పరీక్షా ఫలితాలు నిలిపివేయబడ్డాయి. అభ్యంతరాలు తొలగినప్పుడు వాటి ఫలితాలు ప్రకటించబడతాయి. 7669 75 729 45 46 47 52 54 78 823 24 27 31 నుంచి 75 77 78 81 82 84 93.ఎ 813 43

8021.ఎ 21.బి 24 29 42 48 50 54 58 59 60 62 118 40 44.ఎ 68 250 322 44 411 24.ఎ 478 82 87 568 69 74 89 96 97 607 630 38 53 56 57 58 59 61 746 49 70 89 808 14 28 30 43 44 52 72 87 89 94 909 917 69 70 79 80 91

9036 44 59 79 95 99 155 59 224 25 31 46 318 45 52 55 454 488 538 611 56 60 నుంచి 97 719.ఎ 41 97 816 43 47 61 62 91 907 17 29 29.ఎ 40 41 45 52 53 54

10009 14 27.ఎ 61 63 70 77 78 106 213 30 679 81 709 11 12 16 24 30 47 48 57 60 64 86 90 92 95 813

ఓల్డ్ సెకండరీగ్రేడ్ (టీచర్ ప్రయివేట్)

10666 67 68 71 74 76 77 78 83 90 95 99 700 01 04 07 10 13 19 21 26 27 32 33 34 36 నుంచి 39 42 44 45 46 49 50 51 54 55 56 65 నుంచి 75 78 79 81 నుంచి 84

సీనియర్ బేసిక్ గ్రేడ్ టీచర్ ప్రయివేటు

10787 89 93 809 10 11 14 16 17 19 22 24 26 28 నుంచి 32 35 నుంచి 44 46 47

సెకండరీగ్రేడ్ బేసిక్ ట్రయినింగ్ పరీక్షలు తెలంగాణా కరికులం

ఏప్రిల్-1968 (ఒక సంవత్సరం కోర్సు)

1 నుంచి 15 17 నుంచి 35 37 నుంచి 63 65 నుంచి 85 87 111 12 13 19 20 21 22 26 28 30 నుంచి 36 38 నుంచి 43 45 46 47 49 నుంచి 60 62 63 65 67 68 70 నుంచి 74 78 82 84 85 86 88 నుంచి 92 94 నుంచి 97 203నుంచి06 09 10 11 16 17 18 25 30 33 41 49 61 62 66 67 69 80 81 85 89 91 306 08 14 15 18 21 25 28 33 34 56 58 59 62 63 66 68 నుంచి 74 76 నుంచి 79 81 82 83 85 87 నుంచి 90 95 నుంచి 99. 403 నుంచి 05 07 నుంచి 15 17 నుంచి 27 29 నుంచి 34 36 నుంచి 38 40 నుంచి 45 47 నుంచి 49 51 నుంచి 63 65 70 నుంచి 72 74 నుంచి 77 77ఎ 79నుంచి 83 85 నుంచి 92 95 నుంచి 500 501 నుంచి 12 14 29 నుంచి 34 37 నుంచి 41 53 నుంచి 61 63 నుంచి 66 68 నుంచి 70 79 నుంచి 81 84 నుంచి 600 602 నుంచి 05 07 నుంచి 09 11 12 14 నుంచి 41 43 నుంచి 48 50 నుంచి 59 66 నుంచి 78 80 నుంచి 83 85 నుంచి 90 92 నుంచి 700 701 నుంచి 35 37 నుంచి 39 41 నుంచి 43 45 నుంచి 47 50 నుంచి 53 55 57 58 60 62 నుంచి 66 68 నుంచి 72 74 77 78 88 నుంచి 91 93 నుంచి 800 802 04 నుంచి 07 09 నుంచి 18 20 22 28 30 నుంచి 34 37 40 44 నుంచి 51 54 నుంచి 63 65 నుంచి 74 78 నుంచి 92 96 నుంచి 900 01 నుంచి 04 07 08 11 13 నుంచి 23 25 నుంచి 41 43 54 60 62 68 86 89 నుంచి 95 97 నుంచి 1000

1001 నుంచి 10 12 నుంచి 25 27 నుంచి 32 35 నుంచి 42 44 నుంచి 51 54 నుంచి 59 61 నుంచి 99 1102 03 05

లైట్‌హౌస్‌లు, లైట్‌షిప్‌ల శాఖ

ఆంధ్రప్రదేశ్, విజయనగరానికి 16 కిలోమీటర్ల దూరంలో వున్న సంతోపిల్లి లైట్ హౌస్‌కు చెందిన లస్కర్లు, స్వీపర్ల క్వార్టర్సుకు మార్పులు చేర్పుల పనులను నిర్వహించుటకుగాను, కలకత్తా 22, హేస్టింగ్స్, 6 థాపెల్ రోడ్, లైట్‌హౌస్‌లు లైట్ షిప్‌ల డైరెక్టర్‌వారిచే సీలు వేయబడిన టెండర్లు 1968 జూన్ 26 సాయంత్రం 4.00 గంటల వరకు కోరబడుచున్నవి. ప్రతి టెండరు ఖరీదు ఎనిమిది రూపాయలు. ఇతర వివరాలకు 1968 జూన్ 26 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి. davp 700(5)/68

వి. యస్. ఆర్. కళాశాల, తెనాలి

ప్రకటన

ఇంగ్లీషు, తెలుగు, లెక్కలు, బోటని, కెమిస్ట్రీ, జువాలజీ, ఎకనామిక్స్, కామర్స్ శాఖలలో ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్స్, లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేర్ వారికి ఒక దరఖాస్తు కాపీని పంపవలెను. ఫిజికల్ డైరెక్టర్, డైరెక్టర్‌ల నుండి కూడా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు కాపీ వాల్తేర్, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ వారికి పంపవలెను.

అర్హతలు :

1. లెక్చరర్లు: మొదటి తరగతిగాని 2 వ తరగతి (50% తక్కువ కాకుండా) గల B.A. (Hons లేక M.A., B.Sc (Hons), లేక M Sc. మరియు B Com (Hons) లేక M.Com
2. ట్యూటర్లు / డిమాన్‌స్ట్రేటర్లు: B Com., B A., లేక B. Sc (Hons) M.A. M.Sc. లేక M. Com.
3. అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్, డైరెక్టర్: B. A., B.Sc., B.Com., లతో పాటు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమో.

జులై అరు '68 నాటికి గాని, అంతకు ముందుగాగాని దరఖాస్తులు ప్రిన్సిపాల్‌కు చేరవలెను.

ప్రిన్సిపాల్.

నేపాల్‌కు ఇండియా అదనపు సహాయం

రు 5.4 కోట్లు మంజూరు

ఖట్మండూ, జూన్ 30— నేపాల్‌కు ఇండియా అదనంగా 5.4 కోట్ల రూపాయల సహాయాన్ని మంజూరు చేసింది.

1969 మార్చి 31 వ తేదీ లోపుగా ఈ సొమ్మును ఖర్చుచేయవలసి వుంది. దాన్ని నేపాల్‌లో వ్యవసాయ, విద్య, పారిశ్రామికాభివృద్ధి పథకాలకు వినియోగిస్తారు.

నేపాల్‌గంజ్, ధారబ్‌లవద్ద ఇండియా రెండు పారిశ్రామిక వాటికలను కూడా నిర్మించవచ్చు.

వాటికి స్థలాలను ఈవరకే సేకరించారు.

త్రిభువన్ యూనివర్సిటీ సిబ్బందికి గృహాలను నిర్మించాలని కూడా ఇండియా నిర్ణయించింది.

జాతీయ పరపతి మండలి సమావేశం

వచ్చేనెలలో ఢిల్లీలో జరిగే సూచన

బెంగుళూరు, జూన్ 30 — జాతీయ పరపతి మండలి సమావేశం వచ్చేనెలలో ఢిల్లీలో జరగవచ్చునని తెలుస్తున్నది. ప్రైవేటు బ్యాంకులలో నిల్వఉన్నడిపాజిట్లలో ఎంత శాతం వ్యవసాయ రంగానికి సహాయం చేయడానికి వీలుంటుందో ఆ సమావేశంలో పరిశీలిస్తారు.

ఈ విషయాన్ని మొన్న ఇక్కడ యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ ఆర్.డి. షా తెలియజేశారు.

అయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ. వచ్చే కొద్ది సంవత్సరాలలో, చిన్న, పెద్ద వ్యవసాయదారులకు పరపతి సౌకర్యం కలిగించడం ద్వారా వ్యవసాయ రంగానికి తోడ్పడడంలో ప్రయివేట్ బ్యాంక్‌లకు పెద్ద ఇబ్బంది ఏమీలేదన్నారు.

వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి సహాయం

ప్రయివేట్ బ్యాంకులకు నిజలింగప్పవిజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 30— దేశంలో వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి, ప్రాజెక్టుల నిర్మాణానికి భారీ సహాయం చేయడానికి గాను ముందడుగు వేయవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నిన్న ప్రయివేట్ బ్యాంకులను కోరారు.

ఇక్కడవున్న లాల్‌బాగ్ గ్లాస్ హవుస్‌లో యస్కో బ్యాంకు ఉత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ అయన అలా విజ్ఞప్తి చేశారు.

పురాతన పద్ధతులను అవలంబించేకన్న దేశంలో మారిపోయిన పరిస్థితులను అర్థం చేసుకుని అనుగుణంగా బ్యాంకులు వర్తించాలని అయన అన్నారు.

కరవును పారద్రోలేందుకుగాను మధ్యతరగతి, భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రాముఖ్యత నీయాలని అయన అభిప్రాయపడ్డారు.

దేశంలో కాటక పరిస్థితులను పారద్రోలడంలో చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులకు పాత్ర వున్నదిగాని భారీ ప్రాజెక్టులు కరవు వర్షభావాల పాలిట హామీగా వుండగలవని అయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలోని "నేవింగ్స్"ను సేకరించవలసిందిగా బ్యాంకులను ఉద్బోధించారు.

వ్యవసాయ రంగంలో సహకార సంఘాలు చేస్తున్నకృషికి దోహదంకల్పించవలసిందిగా అయన కోరారు.

ఆర్థిక రంగంలోని సమస్యలపై నిపుణుల అభిప్రాయం

శ్రీ నిజలింగప్ప వివరణ

బెంగుళూరు, జూన్ 30— ఆర్థిక రంగంలో ప్రత్యేకించి, పరిశ్రమలు, ఉద్యోగం ఉపాధి విషయంలో దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తమ అభిప్రాయాలనుతెలియ జేయవలసిందిగా పెక్కుమంది ప్రముఖులకు, నిపుణులకు తాను వ్రాశానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మొన్న వెల్లడించారు.

వీరి అభిప్రాయాల ప్రాతిపదికపై నివేదిక రూపొందించడానికి తాము ఒక సంఘాన్ని ఏర్పాటు చేయగలనని, ఈ విషయాన్ని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఎ. ఐ. సి. సి. పరిశీలిస్తాయని అయన అన్నారు.

మైసూరు పి.సి.సి.అధ్యక్షుడు శ్రీ నాగప్ప అల్వా ఏర్పాటు చేసిన మంత్రులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప పై విధంగా అన్నారు.

బెంగుళూరు ఘరానా దొంగ అరెస్టు

బెంగుళూరు, జూన్ 30— నగరంలో ఒక హ్యూటర్‌తో సహా పందొమ్మిది మోటార్ కారుల దొంగతనం నేరంపై పెద్ద మనిషి తరహాగా వస్త్రాలు ధరించిన ఒక యువకుని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

అతనివద్ద 17 సైద్లు, 13 ట్యూబులు, 19 డిస్కులు హ్యూటర్ సామానులు దొరికాయి. ఈ విషయాన్ని డిప్యూటి కమిషనర్ శ్రీ పి. జి. హలరంకర్ తెలియజేశారు.

కాంగ్రెస్ ఉపసంఘం బొంబాయిలో సమావేశం

బొంబాయి, జూన్ 30— సంస్థను బలపరచేపని పద్ధతులు మానిండడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పాటుచేసిన కమిటీ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది.

వివిధ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలకు పంపించిన ప్రశ్నావళికి వచ్చిన సమాధానాలపై ఆ సమావేశంలో చర్చించారు. మరునాడు బొంబాయి, మహారాష్ట్ర, గోవా, గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్షులను కార్యవర్గసభ్యులను కమిటీ కలుసుకుంటుంది. నిన్న జరిగిన సమావేశానికి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీ శరత్ చంద్రపవార్, డాక్టర్ ఎస్. డి. శర్మ, శ్రీ టి. ఓ. హవాలు పాల్గొన్నారు.

"అణ్వస్త్రాల పోటీ నివారణ ఇప్పుడు అమెరికా, రష్యాల చేతిలో పని"

— ప్రెసిడెంట్ జాన్సన్ వివరణ

నాష్‌విల్లె, టెన్నెస్సీ, జూన్ 30— అణ్వాయుధాల పోటీని కంట్రోలు చేయడం ఇప్పుడు అమెరికా, సోవియెట్ యూనియన్‌ల చేతిలో ఉన్నదని ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న తెలియజేశారు.

ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ, సోమవారంనాడు వైట్‌హౌస్‌లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు జరిగినప్పుడు దేశానికి, ప్రపంచానికి ఈ విషయం గురించి తాను చెప్పవలసింది చాలా వుందని అయన ప్రకటించారు.

దాడికి, రక్షణకు ఉపయోగించే మిస్సైలీల ఉత్పత్తి పరిమితం చేసే విషయం అమెరికాతో చర్చలు జరపడానికి సంసిద్ధతను తెలియజేస్తూ సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికో గత వారంలో చేసిన ప్రకటనను ప్రెసిడెంట్ తన ప్రకటనలో ప్రత్యక్షంగా పేర్కొనలేదు.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం విషయమై నాలుగు సంవత్సరాలకు పైగా చర్చలు జరుగుతున్నాయని ప్రెసిడెంట్ తెలియజేశారు.

"వాతావరణంలో పరీక్షల నిషేధంతో పాటు, అణుయుగంప్రమాదాలను కంట్రోలు చేయడానికి ప్రజలు దృఢ నిశ్చయులై ఉన్నారని, వాటివలన సర్వనాశనం కావడానికి సిద్ధంగా లేరని కూడా అయన చెప్పారు.

పారిస్ చర్చలపట్ల హానోయ్ దృక్పథం

కమ్యూనిస్టు దౌత్యవర్గాల వెల్లడి

లండన్, జూన్ 30— ప్రస్తుతం పారిస్‌లో జరుగుతున్న శాంతి చర్చలలో ఉత్తర వియత్నాం ఉద్దేశాలను అమెరికా సరిగా అవగాహన చేసుకొనలేదని హానోయ్‌తో సంబంధాలుకల కమ్యూనిస్టు దౌత్య వర్గాలవారు చెబుతున్నారు.

వియత్నాం నుంచి అమెరికా ఉపసంహరణపై సంప్రతింపులు జరపాలన్నదే హానోయ్ లక్ష్యమని దాని భావం వియత్నాం సమస్యను రాజకీయ పరిష్కారం కనుకొనడమేనని ఆ వర్గాలవారు తెలియజేశారు.

సైగాన్ ప్రభుత్వంలో హానోయ్ అనుకూల వర్గాలను చేర్చుకొనడం ద్వారా దాన్ని పునర్నిర్మించాలని హానోయ్ కోరుతున్నట్టు అయన తెలియజేశారు.

వియత్నాం నుంచి అమెరికా ఉపసంహరణ అత్యంత ప్రధానమైనదిగా హానోయ్ భావిస్తున్నదని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

అమెరికా ఉపసంహరణ షరతులను గురించి సంప్రతింపులు జరపడానికి హానోయ్ సిద్ధంగా వున్నదని కమ్యూనిస్టు దౌత్యవర్గాలవారు చెప్పారు.

"గిల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలి"

పంజాబ్‌లో ఫ్రంట్ నాయకుల పునరుద్ఘాటన

చండీఘర్, జూన్ 30— గిల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి, రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు జరపాలని పంజాబ్ యునైటెడ్ ఫ్రంట్ నాయకులు మొన్న పునరుద్ఘాటించారు.

శ్రీ ఎస్. పి. డాంగ్ (కమ్యూనిస్టు), శ్రీ కృష్ణలాల్ (జనసంఘం), శ్రీబల్వంత్ సింగ్ (సంత్ అకాలీదళ్) పత్రికలవారితో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సుస్థిర మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే నీతిలో ఏ పార్టీ లేదని, అందువల్ల గిల్‌మంత్రివర్గాన్ని బర్తరఫ్‌చేసి, మధ్యంతరం ఎన్నికలు జరపాలని వారు సూచించారు.

పార్టీలు మార్చినవారి తోడ్పాటుతో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెసుపార్టీ యత్నిస్తే, దాన్ని ప్రజలు సహించరాదని ఫ్రంట్ నాయకులు హెచ్చరించారు.

కేరళ హైకోర్టు జడ్జీగా శ్రీ వి. ఆర్. కృష్ణఅయ్యర్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 30— కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నియమింపబడ్డారు.

శ్రీ కృష్ణఅయ్యర్ కేరళలో ప్రథమ మిశ్రమ మంత్రి వర్గంలో మంత్రిగా పని చేశారు.

శ్రీ వి. నారాయణపిళ్లను కూడా కేరళ హైకోర్టు అడిషనల్ జడ్జీగా రెండు సంవత్సరాలపాటు రాష్ట్రపతిని నియమించారు.

శాసనసభ్యులచే కార్ల కొనుగోలు: అవకాశంలేదని ముఖ్యమంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 30— వాయిదాల పద్ధతిపై గాని, అద్దె - కొనుగోలు పద్ధతిపై గాని కార్లను కొనుక్కునేందుకు శాసన సభ్యులకు వసతులు చేయాలని శ్రీ పోతులగున్నయ్య అసెంబ్లీలో సూచించారు.

దీనికి ముఖ్యమంత్రి సంభవం కాదని, కనీసం మంత్రులకైనా ఇటువంటి అవకాశం లేదని అన్నారు.

ప్రపంచ శాంతి కోసం దివ్యజీవన సమాజం వారు ఋషీకేశ్‌లో డిసెంబర్ 3 వ తేదీన మహాయజ్ఞాన్ని జరుపనున్నట్టు ఢిల్లీ వార్త.

జాతీయ సమైక్య సాధనకు కృషి

ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 30— జాతీయ సమైక్యత సాధనకు యువకులు అంకితం కావాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఉద్బోధించారు.

ఢిల్లీ యువజన ఉత్సవాలను ప్రారంభిస్తూ శ్రీమతి గాంధి పైవిధంగా అన్నారు. పోలీయాలో జరగనున్న లొమ్మిదవ ప్రపంచ యువజన ఉత్సవాల సందర్భంగా ఈ ఉత్సవం ఏర్పాటు చేయబడినది.

యువకులు ద్విగుణీకృత ఉత్సాహంతో ముందుకు వచ్చి, జాతీయ సమైక్యత సాధనకు ఉద్దేశించిన కార్యక్రమాల పట్ల అధిక ఆసక్తి ప్రదర్శించాలని ప్రధాని కోరారు.

ఒరిస్సా సహాయ చర్యలు

అయిదున్నరకోట్ల కేటాయింపుకు కేంద్రం సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 30— ఒరిస్సాలో సహాయక చర్యల క్రింద కేంద్ర ప్రభుత్వం అయిదున్నర కోట్లు మంజూరుకు సమ్మతించింది.

కేంద్ర అధికారుల బృందం సమర్పించిన నివేదిక ననుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది.

బెల్జియం మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం ఓటమి

బ్రస్సెల్స్, జూన్ 30— గాస్టన్ ఇస్కెన్స్ మంత్రివర్గంపై సెనేట్ సభ విశ్వాసాన్ని ప్రకటించింది.

మంత్రివర్గానికి అనుకూలంగా 107మంది, ప్రతికూలంగా 62 మంది వోటుచేశారు. అయిదుగురు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

దిగువ సభలో 115మంది అనుకూలంగా, 86 మంది ప్రతికూలంగా ఓటు చేశారు. అయిదుగురు ఓటింగ్‌లో పాల్గొలేదు.

రామస్వామి ప్రధానుల సమావేశం

అక్టోబర్‌లో జరగకపోవచ్చునట

లండన్, జూన్ 30 — అక్టోబర్‌లో జరగవలసిన రామస్వామి ప్రధానుల సమావేశాన్ని రద్దుచేసినట్టు మొన్న ఇక్కడ దౌత్యవర్గాలవారుచెప్పారు.

ఈ సమావేశాన్ని నవంబర్‌లోగాని, జనవరిలోగాని ఏర్పాటు చేయడానికిగల అవకాశాలను గురించి ఈ ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి.

జులై 9 వ తేదీన ఇక్కడ జరగనున్న రామస్వామి ప్రధానుల సమావేశంలో తేదీ నిర్ణయం జరగగలదని అనుకుంటున్నారు.

లండన్‌లో వచ్చే అక్టోబర్‌లో ఈ సమావేశం జరపమనికి బ్రిటన్ ముందుగా అంగీకరించింది. అయితే అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ప్రధానులు అక్టోబర్‌లో ఈ సమావేశానికి హాజరు కావడం సాధ్యపడదని అధికార వర్గాలవారు భావించారు.

రామస్వామి నాయకులలో పెక్కుమంది కెనడాలో గాని బార్బడాస్‌లో గాని ప్రధానుల సమావేశం జరగాలని భావించడంవల్ల ఈ సమావేశం లండన్‌లో జరుగుతుందని ఖచ్చితంగా చెప్పడం కష్టం.

రామస్వామి ప్రధానుల సమావేశం ఈ ఏడాది జరగకపోవచ్చునని ఆ వర్గాలవారు భావిస్తున్నారు.

జగన్నాథ రథోత్సవం

పూరి, జూన్ 30— పూరి జగన్నాథ సుభద్రాబలభద్రుల రథోత్సవం మొన్న జరిగింది.

సుమారు లక్షమంది భక్తులు ఈ వేడుకను చూశారు.

"చీరపహర్" (రథం ముందర పూలను ఏరడం) సంప్రదాయాన్ని పూరీ మహారాజు నిర్వర్తించారు.

ఈ సందర్భంలో పోలీసులు విస్తారమైన ఏర్పాట్లు చేశారు. ఆరోగ్యశాఖ వారు ప్రజారోగ్య సంబంధమైన జాగ్రత్తలు తీసుకున్నారు.

ఈ ఉత్సవానికి ఒరిస్సా గవర్నర్ డాక్టర్ ఎస్. ఎస్. అన్సారి, మంత్రులు హాజరయ్యారు.

పాకిస్తాన్ సైనిక ప్రతినిధివర్గం

రక్షణ మంత్

తణుకు తాలూకాలో వర్షాలు కురియని స్థితి

నీరులేక నారుమళ్ళు ఎండిపోతున్నవట

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తాడేపల్లిగూడెం, జూన్ 30—

సమయంలో వర్షాలు కురవనందున ఖరీఫ్ వరి పంట దెబ్బతింటుందని భయపడుతున్నారు, తాడేపల్లిగూడెం ప్రాంతంలోను, తణుకు తాలూకాలోను డెల్టా ప్రాంతంలోని గ్రామాలలో వర్షాలు లేక భూములు బీడుభూములుగా కన్పిస్తున్నాయి కాలువలకు నీరువదలిపెట్టి 25 రోజులు అయినా ఇరిగేషన్ చెరువులలో చుక్కనీరులేదు.

గోదావరిలోను, దాని కాలువలలోను నీటి మట్టం బాగాతక్కువగా ఉండడం మూలంగా అనేక కాలువలలో నీరు పారుదల కావడం లేదు.

బస్తా రెండు వందల యాభై రూపాయలు పెట్టి కొనివేసిన ఎక్కువ రాలుబడి విత్తనాల నారుమళ్ళతోసహా అన్ని నారుమళ్లు ఎండిపోతున్నాయి. కాని, మిగిలిన నారు లోతుగానాటినట్టయితే మంచి పంటపండవచ్చునని విచారించినప్పుడు తెలిసిన, వర్షాకాలం ఆలస్యంగా ప్రారంభం కావడం వలన తక్కువ పంట పండవచ్చునని అందరు భావిస్తున్నారు.

నైఋతి ఋతు పవనాలు జూన్ మొదటి వారంలో ప్రారంభం కావలసి ఉన్నా, ఈ సంవత్సరంలో జూన్ 26 వ తేదీన మాత్రం రెండుగంటలపాటు జల్లులుమాత్రం పడ్డాయి. వాతావరణం చల్లగావుంది. ఆకాశం మేఘావృతమైఉంది.

విషేధింపబడిన మార్గాలనుంచి భాగ్యవంతులు, పలుకుబడి కలిగినవారుమాత్రం నీరుతెచ్చుకోవడంతో, అనేకమంది చిన్న కారు రైతులు ఎంతో నష్టానికి గురిఅవుతున్నారు.

స్వంత నీటి వనరులు గలవారి స్థితి మాత్రం కొంత బాగుంది.

మెట్ట ప్రాంతాలలో ఆయిల్ ఇంజన్లు, ఎలెక్ట్రిక్ మోటార్లు ఉపయోగించి మంచి నీరు, ఇరిగేషన్‌కు నీరు సరఫరా చేస్తున్నారు. నీటిని ప్రభుత్వం ఇచ్చింది, ఇమ నివారణ పనులు కూడా ప్రారంభించారు.

ఏలూరులో కవికి, నటికి సన్మానం

'తెలుగు దర్బారు' ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, జూన్ 30—స్థానిక వై. ఎం. హెచ్. ఎ. హాలులో "తెనుగు దర్బారు" అధ్వర్యాన మొన్న సాహిత్యారాధన సభ జరిగినది. శాసనసభ్యులు శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ వెలగలేటి వెంకటాచార్య కవి తమ స్వీయ కావ్యాల నుంచి కొన్ని పద్యాలను వినిపించారు. శ్రీ కురెళ్ళ లక్ష్మణరావు కీర్తి శేషులు శ్రీ అమ్మిశెట్టి లక్ష్మయ్య రచించిన కావ్యాలలోని కవితను వివరించారు.

శ్రీ వెలగలేటి వెంకటాచార్య కవి వినిపించగా, శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడును "తెనుగు దర్బారు" వారు సన్మానించారు.

సాహిత్య సభ పిదప, శ్రీమతి పీసపాటి సత్యవతికి సన్మాన సభ జరిగినది. ఈ సభకు శ్రీ కోకా వెంకటేశ్వర్ అధ్యక్షత వహించారు.

శ్రీ రావిపాటి ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీమతి సత్యవతి నాటకాలలో ఏ పాత్ర ధరించినా, అరంచేసుకొని నటించి ప్రజాపన్నలను పొందుతారని ఆమె నటనాకౌశలాన్ని ప్రశంసించారు.

శ్రీ చుండూరి మధుసూదనరావు, శ్రీ మల్లాది సూర్యనారాయణ ప్రభృతులు శ్రీమతి సత్యవతి మంచి నటిగా ఎంతటి ఉన్నత స్థాయికి చేరుకోగలిగినది వివరించారు.

"తెనుగు దర్బారు" తరపున శ్రీమతి పీసపాటి సత్యవతిని శ్రీమతి వల్లూరి సుబ్బాయమ్మ న్మానించారు.

తెనాలి పట్టణ నటీనట సంఘం సన్మాన పత్రం, విజయశ్రీ కళాప్రభాస - తెనాలి వారి తరపున శ్రీ చుండూరి మధుసూదనరావు సన్మానపత్రం, నూతన వస్త్రాలను శ్రీమతి సత్యవతికి సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెస్ సమావేశం

గుంటూరు, జూన్ — 30ఆంధ్రప్రదేశ్ విద్యార్థి కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ సమావేశం హైదరాబాద్‌లో జులై రెండవ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో జరగగలదని ప్రదేశ్ విద్యార్థి కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ సూర్య దేవర దివాకర్ తెలియచేశారు.

తాడేపల్లిగూడెంలో తాలూకా రజకజన సంఘ సమావేశం

తాడేపల్లిగూడెం. జూన్ 30— ప్రతి గ్రామంలోను తమకై ప్రత్యేకంగా చెరువును కేటాయించాలని, తమను ప్రత్యేకించి అత్యంత వెనుకబడిన కులంగా పరిగణించాలని తాడేపల్లిగూడెం తాలూకా రజకజన సేవాసంఘం వారు ఇటీవల ఇక్కడ సమావేశమై తీర్మానాలను ఆమోదించారు.

అవసరమైతే కోర్కెల సాధనకు రజకులందరు సత్యాగ్రహానికైనా సంసిద్ధులై వుండాలని అఖిల భారత రజకజన సంఘ అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వర్లు అన్నారు.

విజయవాడలో మోహన్ ఫిలిమ్స్‌కు ప్రారంభోత్సవంలో మేనేజింగ్ పార్టనర్ శ్రీ ఆత్మకూరి నాగభూషణంశెట్టిని, వారి చిత్రాల నిర్మాతలు, దర్శకులను ఫోటోలో చూడవచ్చు

పల్లెలు:బస్తీలు

అర్తమూరు : తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా అర్తమూరులో శ్రీ మేడవరపు సత్యకామేశ్వరరావు అధ్వర్యాన శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో మహాన్యాసపూర్వకరుద్రాభిషేకాలు, బిల్వదళ పూజలు. అమ్మవారికి కుంకుమ పూజలు అనావృష్టి నివారణ, సువృష్టి కొరకు వరుణ మంత్ర జపాలు ప్రతినిత్యా జరిపిస్తున్నారు.

నరసంపేట : పంచాయతీ సమితి ఈ వర్షాకాలం సాగుకై 689 ఎకరాలకు "ఐ. ఆర్-8", అయిదు వందల ఎకరాలకు "ఎ. డి. టి. 27" నంబరు మొత్తం 1,189 ఎకరాల అధికోత్పత్తి వంగదాల విత్తనాలను సరఫరా చేసినట్టు మొన్న జరిగిన సమితి సిబ్బంది సమావేశంలో బి. డి. ఓ. శ్రీ దామోదరరెడ్డి వెల్లడించారు. సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీ గంటా ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు.

బాపట్ల : ఇటీవల స్థానిక గ్రంథాలయంలో పట్టణ సాంస్కృతిక వేదిక సమావేశం జరిగినది. ప్రముఖ న్యాయవాది శ్రీ మల్లాది రామమూర్తి ప్రసంగిస్తూ, సాంస్కృతిక సంస్థలు దేశ సమస్యల చర్చా వేదికలుగా కృషి చేయవలసిన, అదే తక్షణ కర్తవ్యమని అన్నారు. శ్రీ ఎస్. ముజీర్, శ్రీ శ్వాబారి వెంకట్రావు స్వీయ కవితలను చదివారు. శ్రీ పోలాప్రగడ సత్యనారాయణ మూర్తి వందనం సమర్పించారు. తొలుత కన్వీనర్ శ్రీ ఇస్కా వసంతకు మార్ స్వాగతం పలికారు.

కొయ్యలగూడెం : హుకుంపేటలో ప్రభుత్వం రు. 7,542-27 ల పిలువగల 3-68ఎకరాల భూమిని 45మందిహరిజనులకు ఇండ్లస్థలాలుగా మంజూరుచేశారు, పట్టాలను కొవ్వూరు డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎస్. వి. హెచ్. శాస్త్రి పంచారు. సమితి ప్రెసిడెంటు శ్రీ పోతిరెడ్డి గంగయ్య అధ్యక్షతన సభ జరిగినది. బి.డి.ఓ. శ్రీ వై. ఎల్. నరసింహం సభను ప్రారంభించారు. శ్రీ ఎస్. వి. సత్యం, శ్రీ పి. జె. రత్నం ఉపన్యసించారు.

కోటబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లా సస్య రక్షణాధికారి, కోటబొమ్మాళి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె. అబ్దుల్. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జె. మాధవరావు, తదితర వ్యవసాయ సమితి సిబ్బంది సహకారంతో కోటబొమ్మాళి సమితిలోని సుమారు నాలుగు వేల ఎకరాల వేడుళనగ పంటకు వచ్చిన "ఎర్ర గొంగళి పురుగు" తెగులు నివారణకు ఎండ్రిన్ మందు జల్లే కార్యక్రమాన్ని ముమ్మరంగా జరుపుతున్నట్టు కోటబొమ్మాళి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పొన్నాన చిన్నకృష్ణన్నాయుడు తెలియచేశారు.

సిద్ధిపేట : పంచాయతీ సమితిలో ప్రధానోపాధ్యాయుల సంఘం వార్షిక సమావేశం సమితి ప్రెసిడెంటు శ్రీ కె. పద్మారెడ్డి అధ్యక్షతన మొన్న జరిగినది. బి. డి. ఓ. శ్రీ ఎం. ఎల్. ఎన్.చారి, శ్రీ డి. సంజీవరెడ్డి, శ్రీ సి. శ్రీధరరావు ఉపన్యసించారు. శ్రీ రాజశేఖరం వందన సమర్పణ చేశారు.

విజయనగరం : ఇక్కడి కొత్తపేటలో శ్రీ జగన్నాథస్వామి రథోత్సవం మొన్న జరిగినది.

సంతమాగులూరు : పంచాయతీ ఆఫీసులో సమితి ప్రెసిడెంటు శ్రీ చింతా వీరయ్య అధ్యక్షతన మొన్న సర్వసభ్య సమావేశం జరిగినది. బి. డి. ఓ. శ్రీ కె. సుబ్బారావు ఎజండాను ప్రవేశపెట్టారు. కొమ్మాలపాడు, ఉప్పుమాగులూరు గ్రామాలలో రు. 2,250 లను మూడు వ్యవసాయపు బావులకు విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారు.

చోడవరం : ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన శ్రీ కైవల్ల దేముళ్ళను చోడవరం తాలూకా నాయీబ్రాహ్మణ సంఘం వారు ఇటీవల ఇక్కడ సన్మానించారు. సభకు శ్రీ కొనమంచిలి గురుమూర్తి అధ్యక్షత వహించారు. చోడవరం నాయీబ్రాహ్మణ సంఘానికి ఈ కింది కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ కొనమంచిలి గురుమూర్తి, కార్యదర్శి: శ్రీ కైవల్ల దేముళ్ళు, సభ్యులు: సర్వశ్రీ గోలుకొండ కన్నయ్య, గోలుకొండ వెంకటరమ, ఎం. కొట్టాపు ఈశ్వరరావు.

కర్నూలు : శ్రీ శారద సంగీత కళాశాల సహాయార్థమై బర్కిలీ సిగరెట్టు కంపెనీ ఆధ్వర్యాన మొన్న ఇక్కడ శ్రీ నూకల చినసత్యనారాయణ బృందం సంగీత కచేరి జరిగినది సమావేశానికి శ్రీ ఎస్. పినాకపాణి అధ్యక్షత వహించారు. శ్రీ కె. చంద్రమౌళి స్వాగతం పలికారు: శ్రీ ఆర్. వి. నరసింహయ్య వందన సమర్పణం చేశారు.

పెరవలి : పంచాయతీ సమితికి చెందిన తేతరిలో కుట్టు శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవం ఇటీవల జరిగినది. శ్రీ భూపతిరాజు సూర్యనారాయణరాజు జండా వందనం చేశారు. పొదలాడ సర్పంచ్ శ్రీమతి మాడభూషి జయలక్ష్మి కుట్టు శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. బి. డి. ఓ. శ్రీ సీతా రామారావు స్వాగతం పలికారు, శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు అధ్యక్షతన సభ జరిగినది. కుమారి సరోజిని ప్రార్థన చేశారు. శ్రీమతి కమల, శ్రీమతి జయలక్ష్మి కుమారి బ్రహ్మావతి మొదలయిన వారు చేత పనుల ఆవశ్యకత గురించి ఉపన్యసించారు.

చీరాల స్త్రీల కాలేజి

చీరాల, జూన్ 30—స్థానిక మహిళా కళాశాల మొదటి సంవత్సరం బి. ఏ., బి. యస్. సి., తరగతులకు విశ్వవిద్యాలయం వారు అనుమతి ఇవ్వనందున అడ్మిషన్లు ప్రారంభం కాలేదని తెలుస్తున్నది.

బాలికలకు చాలా ఇబ్బందిగా వుంది.

సౌకర్యాలకై అదనంగా కొత్తగా షెడ్లు కట్టవలసిన అవసరాన్ని డాక్టర్ వై. ప్రతాప్ కుమార్ ఎన్నడో యూనివర్శిటీకి తెలియజేశారు.

యూనివర్శిటీ వారి అనుమతికి విద్యార్థినుల తల్లిదండ్రులు ఆదుర్దాతో వేచివున్నారు.

"అధికార్లు తమ ప్రతిష్ఠకు రైతును ఎరగా చేస్తున్నారు"

కపిశేశ్వరపురం సమితిలో వెంటూరు సర్పంచ్ ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జూన్ 30— అధికారులు తామేదో ఆలోచించి, దానిని తమ ప్రతిష్ఠా విషయంగా భావించుకొని రైతులను మొహమాటపెట్టి వారిపై రుద్దుతున్నారని మొన్న వెంటూరు పంచాయతీసర్పంచ్ శ్రీ దువ్వూరి లక్ష్మణమూర్తి ఆరోపించారు.

తూర్పుగోదావరిజిల్లా డెవలప్‌మెంటు బోర్డు మొన్న కపిశేశ్వరపురం పంచాయతీ సమితి కార్యాలయంలో సమావేశం జరిపినది. అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ జి. రామారావు సభను నిర్వహించారు.

జిల్లా డెవలప్‌మెంటుబోర్డు కార్యదర్శి శ్రీ కె. వెంకట్రావు సమితి సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, జిల్లా డెవలప్‌మెంటు బోర్డు ఈ సమితిలో వ్యవసాయాభివృద్ధికి అనువైన అనేక ఆధునిక పథకాలను చేపట్టవలసి, రైతులు ఉచితమైన సలహాలిస్తే ఆ స్కీములను అమలుచేయడానికి జిల్లాలోని అన్నిశాఖల అధికారులు సంసిద్ధంగా వున్నారని, వాటి అమలులో రైతులకు సర్వసహాయాలు చేయగలరని అన్నారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ జి. ఎం. షరీఫ్ ఈ సమితిలోని 5,200 ఎకరాలలో "ఐ ఆర్. 8" ను ఈ ఖరీఫ్ పంటకాలంలో వేయడానికి నిర్ణయం తీసుకొన్నారని, సంవత్సరంలో మూడు పంటలను ప్రయోగాత్మకంగా పండించడానికై ఒక్కొక్క ప్లాటుకు అయిదు ఎకరాల చొప్పున నాలుగు ప్లాటులను తీసుకోవడం జరిగినదని చెప్పారు.

వ్యవసాయంలో అధికోత్పత్తికై ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడానికి రైతు ఇదివరకటికంటె ఇప్పుడు చాలా ముందుకు వస్తున్నందున అధికారు, గుమాస్తాలు తాము చేయవలసిన ఎనిని "తరువాత, తరువాత" అని జరుపకుండా వెంటనే చేస్తే చాలని శ్రీ లక్ష్మణమూర్తి విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రి డిప్యూటీ కోఆపరేటివ్ రిజిస్ట్రారు శ్రీ శేషగిరిరావు ఈ సమితిలోని 17 వేల కుటుంబాలు ఇంతవరకు సహకార సభకం కిందకు వచ్చాయని, 63 సహకార సంఘాల ద్వారా ఈ సమితిలో 40 లక్షల రూపాయల స్వల్పకాలపు అప్పులను ఇచ్చామని చెప్పారు.

అలమూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గోదావరి లంకలలోని వందల కొలది ఎకరాల భూమిని పేదలైన సహకార కార్మిక సంఘాలకు ఇవ్వలేదని, నిజంగా లంకల వ్యవసాయం చేసుకునే కుటుంబాలవారు కష్టాలపాలు అవుతున్నారని ఆరోపించారు.

గోదావరి ఈస్ట్రన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ హుస్సేన్ రైతాంగం ముందుకు వచ్చి అభివృద్ధి పన్ను ఇస్తే మురుగు నీటి పథకాలను అమలు జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని, ఈ ఏడు వారం ముందుగానే కాల్వలకు నీటిని వదలడానికి నిర్ణయం జరిగినదని వెల్లడించారు.

జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ బి. పెద కాపు పంచాయతీలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఉత్పత్తులను పెంచే పథకాలను వివిధ రంగాలలో చేబట్టవలెనని కోరారు.

మూలస్థానం వంతెన

కపిశేశ్వరపురం పంచాయతీ సమితి సాధారణ సమావేశం సమితి వైస్-ప్రెసిడెంటు శ్రీ సూరపురెడ్డి రామారావు అధ్యక్షతన జరిగినది.

వేటాయపాలెంలో బాబూ చెరువును లోతు చేయడానికి, గట్లమీద కొబ్బరి చెట్లను నాటడానికి 20 వేల రూపాయలను మంజూరు చేస్తూ, మూలస్థానంలో పరిషత్తు, ప్రభుత్వం, ప్రజాసహాయంతో లక్ష 60 వేల రూపాయల ఖర్చుతో వంతెనను నిర్మించడానికి నిర్ణయిస్తూ తీర్మానించారు.

రాజానగరం సమితి

రాజమండ్రి, జూన్ 30— సబ్ కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి రాజానగరం సమితిలో వర్షాభావంవల్ల దుర్భిక్షానికి గురయిన గ్రామాల పర్యటన సందర్భంగా మొన్న తోకాడలో పేదలకు వస్త్రాలను పంచారు.

మహబూబ్‌నగరం జిల్లా అభివృద్ధి మండలి

కొల్లాపురంలో సమావేశం

మహబూబ్‌నగరం, జూన్ 30— మహబూబ్‌నగరం జిల్లాలో మరిన్ని నీటి పారుదల వసతులు కలుగజేసే విషయమై జిల్లా అభివృద్ధి మండలి ఇటీవల కొల్లాపూర్‌లో సమావేశమై చర్చించింది.

అభివృద్ధిమండలినిపూర్తిగావినియోగించుకొనిఅధికాహారోత్పత్తి సాధించేందుకుగాను సమస్యలను పరిష్కరించుకొని మండలిలో సహకరించవలసిందిగా అనధికారులను జిల్లాకలెక్టర్ శ్రీ వి. కె. దార్ కోరారు.

కొల్లాపూర్‌లో నీటిఎద్దడి పరిష్కారానికి గాను పథకాన ప్రతిపాదనలను చేయవలసిందిగా కలెక్టర్ అడిగారు.

ప్రభుత్వ విడులను మంజూరుచేసిన వెంటనే అల్పనీటి పారుదలకు ప్రాధాన్యత విస్తామని, వ్యవసాయోత్పత్తులను పెంచడానికి పంచ్‌నెట్లను నెలకొల్పవలసిందిగా ఆయన రైతులకు సలహా ఇచ్చారు.

జిల్లా అభివృద్ధిమండలి నేడలను సక్రమంగా ఉపయోగించుకొని, జిల్లా అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవలసిందిగా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి అన్నారు.

తరచు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి రైతు సమస్యలతో పరిచయం పెట్టుకోవలసిందని, వివిధ రంగాలలో అభివృద్ధిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయవలసిందని ఆయనఅధికారులనుద్దేశించిఅన్నారు.

సాగర్ ఆయకట్టు గ్రామాలలో శ్రీ నాయుడు పర్యటన

నల్గొండ, జూన్ 30— రెవిన్యూ బోర్డు నాలుగవ సభ్యులు శ్రీ బి. జె. నాయుడు ఇటీవల మిర్యాలగూడాలోని నాగార్జునసాగర్ ఆయకట్టు గ్రామాలను సందర్శించాను. ఆయనతోపాటు స్పెషల్ కలెక్టర్ శ్రీ లక్ష్మీరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీ ఎల్. వెంకటరత్నం తదితర అధికారులు కూడా వచ్చారు.

యదగిరపల్లి, అళ్ళగడప ఆయకట్టు దారులతో చర్చించి నీరు, విత్తనాలు, ఎరువుల సేకరణలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.

అళ్ళగడపలో వున్న చెరువుపు మూసీనది నుంచి ఫీడర్ కాలువను మరమ్మతులు చేయించవలసిందిగా అళ్ళగడప ఆయకట్టు దారులు కోరారు.

కృష్ణా బరాజ్ రెండవ పంటకుగాను నీటిని సరఫరా చేస్తున్నందువలన జులై 15 కు ముందుగా నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు విడుదలచేసే అవకాశాలు లేవని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కోటిరెడ్డి, బోర్డు సభ్యులు శ్రీ నాయుడులో అన్నారు.

ఇదే కారణం వలన సాగర్ ఆయకట్టు దారులకు వచ్చే పంటకాలంలో కూడా జులై 15 కు ముందుగా నీటిని విడుదల చేయడం జరుగదని ఆయన స్పష్టంచేశారు.

ఆకాశవాణి

మంగళవారం జులై 2

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం. శుద్ధోదయం 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 పొలంపనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 వనితావాణి. 1-30 ఆంగ్లములో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 5-55 స్థానిక ప్రకటనలు. 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 పురాణ కాలక్షేపం, 6-30 చిత్రతరంగిణి—ఫిల్మ్‌సంగీతం. 7-00 తెలుగులో వార్తలు, 7-15 వంటసీమలు. 7-45 రేడియో వార్తావాహిని. 8-00 లలిత సంగీతం, 8-30 ఢిల్లీ నుంచి రిలే, 8-40 ప్రాదేశిక సంగీత సంగీత్, 9-00 ఆంగ్లంలోవార్తలు. 9-15 ఢిల్లీనుంచి రిలే. 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం.మంగళధ్వని. 6-40 ఆంగ్లంలోవార్తలు, 6-45 భక్తిరంజని. 7-00 తెలుగులోవార్తలు, 7-15 విజయవాడ పలె, 7-45 సంకీర్తనం, 7-55 సూక్తిముక్తావళి.8-00 ఆంగ్లంలో వార్తలు, 8-30 వాద్యగోష్ఠి. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వనితావాణి, 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులోవార్తలు, సా॥ 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6-30 గ్రామస్థు రేడియో గోష్ఠి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 పద్యపఠనం, 7-30 చిత్రసీమ, 7-45 రేడియో వార్తావాహిని. 8-00 మీరు కోరిన పాటలు, 8-30 ద్వారం రమణకుమారి 9-00 ఆంగ్లంలోవార్తలు, 9-15 ఢిల్లీనుంచి రిలే, 9-30 గోగ్రహణం హరికథా కాలక్షేపం అంగ్లంలో వార్తలు. 10-40 జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2-00 శాస్త్రీయ సంగీత్, 2-30 స్త్రీల కార్యక్రమం, సా॥ 7-30 శాస్త్రీయ సంగీత్ 8-00 మరాటి శ్రోతలకు, 8-40 శాస్త్రీయ సంగీతం 9-00 చిత్రపఠనే. 10-00 జనగణమన, ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416-7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 సంగీతామృతం, 9-15 కమలా త్యాగరాజు: వీణ, 8-45 గీతమంజరి, 10-30 సుధుర గీతం. 10-35అంగ్లంలోవార్తలు.మ॥ 1-30 వాద్యగోష్ఠి, 1-45 చిత్రగానం, సా॥ 5-30 కార్మికుల కార్యక్రమం, 6-00 విరామ సంగీతం. 6-15 కార్యక్రమ వివరణ. వాణిజ్యవార్తలు, 6-30 వాద్యసంగీతం, వీణ, 6-45 చిత్రగానం, 7-30 వ్యవసాయదారులకు, 8-00విలయాట్టుమైదానం 8-10విరామ సంగీతం, 8-15 జనతానగర్ - సంఘం, 8-50 వాద్య సంగీతం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-30 గీతమాలిక, 11-00 జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ 6-57 వందేమాతరం, మంగళధ్వని 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 7-30 పి. పేదనాయికి 8-00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 మద్రాస్ ఎ పలె, 6-45 లలితసంగీతం7-00తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి, 7-30 చిత్రగానం, 8-30 రేడియో న్యూస్ రీల్. 8-40 విరామసంగీతం, 8-45 మద్రాస్ ఎ పలె, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 ఢిల్లీనుంచి రిలే. 10-30 ఆంగ్లంలోవార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన. ప్రసార సమాప్తి.

జీవవాక్యం

భారత ఆహార సంస్థలో ఉద్యోగుల సర్వీసు భద్రత

భారతీయ ఆహార సంస్థ గత మూడు సంవత్సరాలుగా ఆహార ధాన్యాల వాణిజ్యం చేస్తున్నది. దేశంలో జటిలమైన ఆహార సమస్యను పరిష్కరించే ఉద్దేశంతో 1965లో పార్లమెంటు చట్టం ద్వారా ఇది అమలులోకి వచ్చినది.

శైశవావస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుంచి అనేకమంది ఉద్యోగులను ఈ సంస్థలోకి తీసుకొన్నారు. ఈ సంస్థ వారే విద్యార్హతలు, పూర్వానుభవాలను పరిగణించి మరికొంతమందిని నేరుగా ఉద్యోగాలకు తీసుకొన్నారు.

తమ భవిష్యత్తును సంస్థమీదనే వుంచిన అనేకమంది యువకులు ఈ సంస్థలో పని చేస్తున్నారు. ప్రధానంగా వీరిలో అధిక సంఖ్యాకులు కేంద్ర ఆహారశాఖ ఉద్యోగులు. భారత ఆహార సంస్థ నియమించిన ఉద్యోగులు అల్పసంఖ్యాకులే.

1967 జూలైలో చట్టాన్ని సవరించే నిమిత్తం బిల్లు నెంబరు 103ను లోకసభలో ప్రవేశపెట్టారు. కేంద్ర ఆహార శాఖోద్యోగుల ఉద్యోగపు హక్కులు, వారి సీనియారిటీ లను రక్షణ కల్పించేందుకు ఈ సవరణను ఉద్దేశించారు. ఇలా సవరించడం కేంద్ర ఆహార శాఖోద్యోగుల కంటె విద్యార్హతలు, ఎన్నదగు పూర్వానుభవం గల ఆహార సంస్థ ఉద్యోగుల హక్కులను నిర్లక్ష్యం చేసినట్టే అవుతుంది.

పైగా, కేంద్ర ఆహార శాఖోద్యోగులలో చెప్పుకుంటి పెట్రియ్యులేషన్ ప్యాసయి, లేక పూర్తి చేయనివారు కూడా వున్నారు. ఇట్టి పరిస్థితులలో ఈ ఆహార సంస్థనే నమ్ముకొని తదితర ఉపాధి అవకాశాలను వదలుకొనిన ఆహార సంస్థ ఉద్యోగుల గతి "రెంటికి చెడ్డ రేవడి" అవుతుంది.

న్యాయ శాస్త్రం ప్రకారం చూచిన ఈ సవరణను అమలుపరిచితే, ఆహార సంస్థ నేరుగారిక్రూట్ అల్పసంఖ్యాకవర్గం (డైరెక్టు రిక్రూట్సు) వారికి ఉద్యోగ భద్రత ఉండదు. ఏ సవరణ అయినా ప్రభుత్వం చేసేటప్పుడు అదినిర్వాజనశ్రేయోదాయకంగా ఉండవలెనుకాని, ఆ సవరణ పాక్షికదృష్టితో చేయరూడదు. ఒకవేళ ప్రభుత్వం సవరణ అవసరం అని తలిస్తే, ఆహారసంస్థ ఉద్యోగులకు (డైరెక్టు రిక్రూట్స్) కూడ అనువర్తించేటట్టు చేయాలి.

భారత ఆహారసంస్థ స్వతంత్రప్రతిపత్తి గల సంస్థ. దీనికి ఈ హక్కును వట్టంలోనే పొందువరచారు. ప్రభుత్వం శాసనం చేసేటప్పుడు అన్ని దూరదృష్టితో ఆలోచిస్తుంది. స్వతంత్ర ప్రతిపత్తి అనేది ఆ సంస్థ కార్యనిర్వహణకు అవసరం.

సెక్షన్ 12 (3) ప్రకారం ఈ సంస్థలో పనిచేసే ఉద్యోగుల సర్వీసు నియమాలు-సెక్యూరిటీ మినహాయించి-గురించి ఏదైనా నిర్ణయం చేయవలసినది ఈ సంస్థే. కనుక మిగిలిన ఆర్థిక సంబంధమైన విషయాలు అలావుంచి, సంస్థకు సంబంధించిన ఉద్యోగుల భవిష్యత్తును నిర్ణయించే హక్కు లేనప్పుడు "స్వతంత్ర ప్రతిపత్తి" వేరెక్కడిది ?

సంస్థ నియమించిన డైరెక్టు రిక్రూట్స్, ఆహార శాఖోద్యోగుల సీనియారిటీ నిష్పత్తి తేల్చనిచే సవరణను చేపట్టవలదని, సర్వ ఉద్యోగవర్గ శ్రేయోదాయకంగా సవరణను చేయవలసిని ప్రార్థిస్తున్నాము.

డైరెక్టు రిక్రూట్ల ప్రమోజనాల రక్షణో ద్దేశంతో సవరణను (బిల్లు నం. 103/67) ప్రతిపాదించారు. ఆహార సంస్థ (డైరెక్టు రిక్రూట్స్), ఆహారశాఖోద్యోగుల మధ్య అశాంతమ్యాన్ని సృష్టించే ఉద్దేశంతో ఏ సవరణను చేయకూడదు.

ఆహార సంస్థ ఉద్యోగులందరి (డైరెక్టు రిక్రూట్స్, శాఖోద్యోగుల) భద్రత దృష్ట్యా అనువయిన సవరణను చేయాలి. ఆహార శాఖోద్యోగుల సందరినీ పూర్తిగా ఈ సంస్థలో విలీనం చేయడంతోటుండు, డైరెక్టు రిక్రూట్ల సీనియారిటీ, ప్రమోషన్ సమస్యలను తేల్చాలి.

ఎం. అప్పారావు,
కార్యదర్శి, విజయవాడ శాఖ భారత ఆహార సంస్థ ఉద్యోగుల సంఘం

కర్నూలు జిల్లాలో అదనపు బస్సుల ఆవశ్యకత

కర్నూలు జిల్లాలోనిపత్తికొండ, ప్రభుత్వ బస్సులలో పెద్ద బస్సు స్టాపింగులలో కొండరికి మినా, బస్సు ప్రయాణీకులకు టికెట్లు లభించడంలేదు. అవి కూడా లాంగ్ రూట్లకు తప్ప దగ్గర ఊళ్ళవారికి ఎంత ప్రయత్నించినా దొరకడంలేదు.

అత్యవసరమైన పనులకు వెళ్లేవారి గతి ఏమికాను ?

దగ్గరి స్థలాలకు వెళ్లే కొందరు అవసరం నిమిత్తం దూర ప్రదేశాల టికెట్లు కొని పోతున్నారు.

మధ

విద్యాభివృద్ధికి గ్రామీణులు, ఉపాధ్యాయుల సమష్టి కృషి

ముఖ్యమంత్రి కాటూరు హైస్కూలు సభలో శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గన్నవరం, జూన్ 30—

విద్యాభివృద్ధికి గ్రామీణులు, ఉపాధ్యాయుల సమష్టి కృషి ముఖ్యమని కృష్ణాజిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కాటూరు హైస్కూలు సభలో విజ్ఞప్తి చేశారు.

గత సంవత్సరం కృష్ణాజిల్లాలో నూటికి నూరుశాతం ఎస్. ఎల్. ఎల్. సి పరీక్ష ఫలితాలను పొందినది కాటూరు హైస్కూలు ఒక్కటేనని వెల్లడించి, అదే స్కూలు రెండవసారి విజయంపొందినందుకు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

సమర్థులయిన ఉపాధ్యాయులకు తగుప్రోత్సాహం ఏర్పాటుచేయలేక పోతున్నందుకు ఆయన తమవిచారం వ్యక్తపరచారు.

ఉపాధ్యాయుల సహకారం, కమిటీవారి అండదండలను కాటూరు ప్రధానోపాధ్యాయులు శ్రీ తూమాటి కోటేశ్వరరావు పద్విని యోగ పరిచారని ఆయన తమహర్షం వెలిబుచ్చారు.

ఉపాధ్యాయ నియోజకవర్గం విషయం ఆయన ప్రస్తావిస్తూ, తాను చేయ గలిగినది, ఇదివరలో చేసినది వివరించి చెప్పడం వల్ల అభ్యర్థి ఓట్లు సంపాదించ వచ్చు కాని, మరొక మార్గం వల్ల సాధ్యం కాదని శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు స్పష్టీకరించారు.

ఒత్తిడులకు జడిసి ఓటు చేయవలసిన అవసరంలేదని, అయితే, ఓట్ల సంపాదనలో ఇతరులమీద అభాండాలను వేయడం మంచిది కాదని చైర్మన్ అభిభాషించారు.

స్కూలు కమిటీ తరఫున శ్రీ బి. ఎస్. మూర్తి స్వాగత వచనాన్ని సమర్పించారు.

ఉయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఈనాడు ఉపాధ్యాయులలో అనైక్యత, గ్రామస్థుల సహకారం లేకపోవడంవల్ల విద్యాభివృద్ధి కుంటువడుతున్నదని పేర్కొన్నారు.

పరిషత్తు డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె. సూర్యనారాయణ, గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. ఎస్. వి. ఎం. వరప్రసాదరావు ఉపాధ్యాయులను, గ్రామస్థులను అభినందించారు.

ఈ యేడు స్కూల్‌ఫైనల్ పరీక్షలలో నూటికి నూరుశాతం పరిజ్ఞానాలను సాధించినందుకు ఉపాధ్యాయులను అభినందించడానికి సూళ్ళ కమిటీ అధ్యక్షులు శ్రీ సూరెడ్డి వెంకట్రామయ్య అధ్యర్యాన ఈ సభ జరిగినది.

జిల్లా పెడికల్ ఆఫీసరు శ్రీ పి. అర్జున రావు మాట్లాడుతూ కాటూరు గ్రామస్థులు భవననిర్మాణంలో క్యాగంచేశారని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు ముందంజ వేస్తున్నారని అభినందించారు. కష్టపడి మంచి ఫలితాలను చూపుతున్న ఉపాధ్యాయులకు "రెడ్ ఎంబ్లేం"ను ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహింపవలెనని ఆయన సూచించారు.

ఉయ్యూరు, ముదునూరు, కలువపాముల పెంట్రప్రగడ, వసమర్రు హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు కూడా సభలో మాట్లాడారు.

కాటూరు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ తూమాటి కోటేశ్వరరావు కృతజ్ఞతలను తెలుపుతూ స్కూలు కమిటీ అధ్యక్షులు శ్రీ సూరెడ్డి వెంకట్రామయ్య పాఠశాలకు కావలసిన అభివృద్ధికర విషయాలలో నూరుపాళ్ళు సహకారం ఇవ్వడంలో ఉత్సాహం చూపుతున్నారని ప్రకటించారు.

ప్యాసింజర్ రైలుపై బందిపోటు దొంగల దాడి

ఎదురుతిరిగిన ప్రయాణీకుని కాల్చివేత

మైన్‌పురి, జూన్ 30 — ఫరూఖాబాద్—ఢిల్లీ ప్యాసింజర్ రైలులో ప్రయాణిస్తున్న ఒక ప్రయాణీకుని బందిపోటు దొంగలు మొన్న రాత్రి ఫర్ఖా—మోటా స్టేషన్ల మధ్య కాల్చి చంపినట్టు ఇక్కడకు అధికారికంగా తెలియవచ్చింది.

బందిపోటు దొంగలు అలారం గొలుసును లాగి, రైలును ఆపివేసి ఆ కంపార్టుమెంట్‌లోని ప్రయాణీకులను దోచుకొనడం ప్రారంభించారని ప్రయాణీకుల ఆర్తనాదాలు విన్న రైల్వే పోలీసులు ఆ పెట్టె వద్దకు వచ్చి బందిపోటు దొంగలను ఎదిరించారని ఉభయులమధ్య కాల్పులు జరిగాయని తెలుస్తున్నది.

ప్రయాణీకులలో ఒకడు బందిపోటు దొంగలపై ఎదురుతిరగగా అతనిని వారు కాల్చి చంపారు. ఈ సంఘటనలో గాయపడినవారిని ఇక్కడ అనువత్రిలో చేర్చారు.

భారత్ సేవక్ సమాజ్

అపఖ్యాతి పొందడానికి కారణం రాజకీయాలేనని చైర్మన్ అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30—భారతసేవక సమాజ్ విఫలం కావడానికి ప్రభుత్వ సహాయాన్ని అర్థించడమే అసలు కారణమని సమాజ్ చైర్మన్ శ్రీమూర్తి రాజు అభిప్రాయపడ్డారు.

భారత సేవక్ సమాజ్ కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తూ అలా అన్నారు. ఈ సంస్థకు చెందిన వివిధ విభాగాలకు వలసిన కార్యనిర్వాహక వర్గాలను ఎన్నుకోవడమే కాకుండా భవిష్యత్కార్యక్రమాలను ఈ రెండు రోజుల సమావేశంలో రూపొందిస్తారు.

తొలుత సమాజ్ కార్యదర్శి శ్రీ ఆర్. సుల్తాన్ అహూతులను ఆహ్వానించారు.

కార్యకర్తలందరు నిర్లక్ష్యవైఖరి వదలి సేవాదృక్పథం త్యాగనిరతితో ఇతరులకు ఆదర్శంగా వుండాలని శ్రీ మూర్తిరాజు అన్నారు.

భారత సేవక్ సమాజ్ అన్ని స్థాయిలలోను రాజకీయాలనే సుడిగుండాలలో పడి చిన్నాభిన్నమైపోయిందని, ప్రజల మనోగత అభిప్రాయాలను, ఆశలను అర్థంచేసుకుంటూ వారితో కార్యకర్తలు మిళితమైపోవాలని ఆయన సలహా ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వాన్ని గాని మరెవరినైనా గాని తృప్తి పరచేందుకు మనం కార్యక్రమాలను రూపొందించలేమని, గ్రామాలలో ప్రేళ్ళూనిన ఈ సమాజ్, కార్యక్రమాలను ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఈ సమాజ్ వ్యవస్థాపకులైన జవాహర్‌లాల్ ఆశించిన మేరకు సమాజ్ శాఖలను ఏర్పరచేందుకు తాను రాష్ట్రంలో ప్రతి జిల్లా, తాలూకాలలో కూడా పర్యటించగలనని శ్రీ మూర్తిరాజు తెలియజేశారు.

విజాయతీవరులైన ప్రజలను, భారత్‌ను నిర్మించవలసిందని ప్రముఖ సర్వోదయ నాయకులు శ్రీ శంకరరావ్‌దేవ్ సమాజ్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

శ్రీ అన్నా సాహెబ్ సహస్రబుద్ధి కూడా శ్రీ దేవ్ అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, స్వయంసేవక సంస్థలలో పనిచేసేవారి ఆలోచనలలో పూర్తి మార్పు అవసరమని తాను అభిప్రాయపడుతున్నట్టు ఆయన అన్నారు.

సంస్థ బలహీనమవడానికిగల కారణాలను పేర్కొంటూ ఉన్నత తరగతి వారికి మధ్య తరగతి వారికి, చిన్న తరగతి వారికి, అంతరాలు నానాటికి అధికం కావడం ఒకటి అని ఆయన వివరించారు.

ప్రభుత్వ శక్తి ఆర్థిక సహాయాలపై ఆధారపడే తత్వాన్ని కార్యకర్తలు వదలి విరాళాలు, స్వయం కృషితో స్వయం శక్తిని ఏర్పరచుకోవాలని శ్రీ సహస్రబుద్ధి సలహా ఇచ్చారు.

మద్రాసులో తిరిగి అగ్నిప్రమాదాలు

మద్రాసు, జూన్ 30— మొన్న కూడా మద్రాసు నగరం మురికివాడలలో ఏడు అగ్నిప్రమాదాలు జరిగినాయి.

ఏడు ఇళ్ళు కాలిపోయాయి, ఎవరికి గాయాలు కాలేదు.

ఈ అగ్నిప్రమాదాలకారణాలపై పోలీసు పరిశోధన పరిపాటం ఇంకా తెలియరాలేదు.

హైదరాబాద్‌లో కేంద్ర సంక్షేమ సంఘం వార్షికోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్

"సమ్మెలు దేశ ప్రగతికి హానికరం"

దక్షిణమధ్యరైల్వేఉద్యోగులసమావేశంలో డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జూన్ 30—

సమ్మెలు దేశ ప్రగతికి హానికరమని ఉద్యోగులు, కార్మికులు గ్రహించాలని, తమ కోర్కెలను సంప్రతింపుల ద్వారా సఫలీకృతం చేసుకొనాలని నిన్న సాయంత్రం ఇక్కడ దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం తృతీయ వార్షిక సర్వసభ్య సమావేశానికి కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు ప్రారంభోత్సవం చేస్తూ తెలియజేశారు.

ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం తీర్చేందుకు కృషి చేయవలసి వున్నది కాని ప్రస్తుతం దేశం ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న సమయంలో పరిష్కార సాధ్యమైన కోర్కెల విషయంలో మాత్రమే కృషి చేయాలని ఆయన అన్నారు.

రైలు ప్రమాదాల విషయంలో ప్రస్తావించి సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రవర్తించి, వాటిని అరికట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

రైల్వేలలో విభిన్న సంఘాలు విషయం మాట్లాడుతూ, ఒక పరిశ్రమకు ఒకే సంఘం వుండడం అవసరమని అన్నారు. ఒకే సంఘం ద్వారా తమ కోర్కెలను సఫలీకృతం చేసుకునేందుకు ప్రయత్నించాలని ఆయన సలహా యిచ్చారు.

శ్రీ పి. సుబ్బరామయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ దేశం స్వాతంత్ర్యం పొందిన అనంతరం రైల్వేలు ప్రగతిని సాధించాయని, సిబ్బంది సాధకబాధకాలు మాత్రం యదాస్థితిలోనే వున్నాయని అన్నారు.

తొలుత ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ సి. హెచ్. వి. చలపతిరావు ప్రసంగిస్తూ సమైక్యతతో కోర్కెల సాధనకు కృషి చేయాలని అన్నారు.

కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నివేదికను సమర్పించారు.

శ్రీ ఎన్. ఎం. ఎ. ఖద్దూస్ అనంతరం ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ వి. వి. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

విజయవాడలో గృహ యజమానుల సంఘ సమావేశం

విజయవాడ, జూన్ 30— పురపాలక సంఘ చట్టం 87 సెక్షను ననుసరించి క్యాపిటల్ వ్యాల్యూను ఆధారంగా చేసుకుని 'ఆస్తి పన్ను విధించే భాగమును రద్దుచేయమని రెంటల్ వాల్యూను ప్రాతిపదికగా వుంచి ఆస్తిపన్నును విధించే పద్ధతిని, గృహ యజమానులు, నివసించే ఇండ్లకు అద్దెకు ఇచ్చిన ఇండ్లకు వర్తించేవిధంగా చట్టాన్ని మార్పుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ విజయవాడ గృహ యజమానుల సంఘం తీర్మానించింది.

సమావేశానికి శాసనసభ్యులు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు.

అప్పారావుపేటలో అగ్నిప్రమాదం

72 ఇళ్లు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాడేవల్లిగూడెం, జూన్ 30 — ఒక ప్రాథమిక పాఠశాలతో సహా 72 ఇళ్ళు, కొంత కరెన్సీ, ధాన్యం ఇటీవల అప్పారావుపేటలో వరుసగా మన్రీతి అయ్యాయి.

ఈ వార్తను ఉరుకులు పరుగులు పెట్టుకుని నాలుగుమైళ్ళ దూరంలో వున్న స్థానిక అగ్నిమాపక దళానికి ఒక వ్యక్తి పోనుద్వారా తెలియజేశాడు. తీరా అగ్నిమాపక దళం అక్కడకు చేరేసరికి ఏమీ మిగలలేదు.

బాధితులందరు చాలావరకు వ్యవసాయ కూలీలు లేక కల్లు గీతవారు.

86 కుటుంబాలు నిరాశ్రయమైనాయి.

సరిహద్దు గాంధీకి డాక్టర్ కె. ఎల్. రావు ఆహ్వానం

గాంధి శతజయంతి సమయంలో విజయవాడ రావలసిందిగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 30— గాంధీజీ శతజయంతి ఉత్సవాల సమయంలో సరిహద్దు గాంధి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను ఇండియా పర్యటనకు వచ్చినప్పుడు విజయవాడ కూడా రావలసిందిగా తాము కోరినట్టు కేంద్ర, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు విన్న ఇక్కడ తెలియచేశారు.

ఇండో-ఆఫ్ఘన్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ అధ్యర్యాన విజయవాడ మెడికల్ హాలులో స్టేట్ బ్యాంకి ఏజంటు శ్రీ సాల్మన్‌రాజు అధ్యక్షతన నేటి ఉదయం ఇక్కడ సభ జరిగింది.

స్థానిక ఇండో-ఆఫ్ఘన్ స్నేహ సంఘ అధ్యక్షులు శ్రీ షెరీఫ్-బి. హుస్సేన్ కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును అభినందిస్తూ, ఆఫ్ఘనిస్థాన్ పర్యటన విషయాలను వివరించవలసినదిగా కోరారు.

డాక్టర్ రావు పర్యటన వివరాలను తెలియజేస్తూ ఆ దేశం రకరకాల ఫలాలకు నిలయమని అన్నారు.

ఆ దేశ పర్యటనలో తమకు తెలియని అనేక విషయాలను అవగాహన చేసుకొనుటకు అవకాశం కలిగిందని అన్నారు.

వైశాల్యంలో ఆంధ్రప్రదేశ్ కంటె పెద్దదని, జనాభా ఒకటిన్నర కోట్లని అన్నారు. ఆ దేశంలో సాలీనా 12 అంగుళాల వర్షం పడుతుందని, మంచురూపంలో వర్షం పడుతుందని, ఆ మంచు ఏప్రిల్ నెలలో కరగి నదులకు వరదలు వస్తాయని ఆయన తెలియజేశారు.

దేశానికి ఉత్తర ప్రాంతం సారవంతమయినదని అన్నారు. కుటుంబంలోని ప్రతి యువకుడు విధిగా రెండు సంవత్సరాలపాటు సామాన్య కూలీగా పనిచేయాలని, పట్టభద్రులు ఒక సంవత్సరంపాటు పనిచేయాలని ఆయన అన్నారు.

ఆదేశంతోస్నేహ సంబంధాలను పెంపొందించుకొనుటకు భారతీయులు ఎక్కువగా కృషిచేయాలని శ్రీ రావు అన్నారు.

శ్రీ కూనల పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేస్తూ, డాక్టర్ రావు సేవలను కొనియాడారు.

తొలుత షెరీఫ్-బి. హుస్సేన్ ముఖ్య అతిథికి స్వాగతం చెప్పి పుష్పమాల సమర్పించారు.

శ్రీ ఎస్. శేషాచారి

ప్రభుత్వ విధి నిర్వహణలో గణనీయమైన కృషికి బహుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 30— విధి నిర్వహణలో గణనీయమైన కృషి చేసే వారికి ప్రోత్సాహకరంగా బహుమతులనివ్వాలనే పథకం కింద నాగార్జున సాగర్ ప్రాజెక్టులోని డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసులో అప్పర్ డివిజనల్ గుమాస్తాగా పనిచేస్తున్న శ్రీ ఎస్. శేషాచారికి 150 రూపాయల నగదు బహుమతి నిచ్చారు.

సాగర్ స్టోర్సు డివిజన్‌లో చాలా కాలం నుంచి కుప్పలుగా పడివున్న పాత పైళ్ళపై త్వరితంగాను, సమర్థవంతంగాను నిర్ణయాలు చేసినందుకు, పట్టుదల, ఓపిక, నేర్పు చూపినందుకు ఆయనకు 150 రూపాయల బహుమతి నీయడం జరిగింది.

గత శనివారంనాడు జరిగిన ప్రత్యేక సభలో శ్రీ శేషాచారిని డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ పి. ఎ శేషన్ అభినందించారు.

చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఆర్థిక సలహాదారు అయిన శ్రీ ఎం.ఎ. లక్ష్మణ్ శ్రీ శేషాచారిని అభినందిస్తూ ఉద్యోగులందరు శ్రీ శేషాచారిని ఆదర్శంగా పెట్టుకోవాలన్నారు.

భార్యను హత్యచేసిన నేరానికి యావజ్జీవ శిక్ష

తొస్సిపూడి కేసులో సెషన్సు జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జూన్ 30— రామచంద్రపురం తాలూకా తొస్సిపూడిలో సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి తన భార్యకు విషంఇచ్చి చంపాడనే అభియోగం మీద అతనికి యావజ్జీవ కారాగారశిక్షను విధిస్తూ అదిషనల్ సెషన్సు జడ్జి శ్రీ ఎం. ఎ. ఖాదర్‌ఖాన్ మొన్న తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం "ముద్దాయి తన మూడవ భార్య అన్నపూర్ణమ్మకు తన ఇంటికి వచ్చే ఒక వ్యక్తితో అక్రమ సంబంధం వున్నదని అనుమానించి గత అక్టోబరు 16 వ తేదీన సామర్లకోట వెళ్ళి విషం తెచ్చి తన భార్యకు ప్రయోగిద్దామని దాచివుంచాడు. అదేవిధంగా 16 వ తేదీ రాత్రి రెండు గంటలకు అన్నపూర్ణమ్మ తొస్సిపూడిలోని తమ ఇంటిలో నిద్రిస్తున్న సమయాన ఆమెను చంపాలనే ఉద్దేశంతో ఆ మెనోటిలో బలవంతంగా విషం పోసి, పారిపోయాడు. అన్నపూర్ణమ్మ తెల్లవారుజామున నాలుగు గంటలకు చనిపోయింది.

"తానే ఆత్మహత్య చేసుకుంటున్నట్టు అన్నపూర్ణమ్మ వ్రాసినట్టుగా దొంగ లేఖ నొకదానిని ముద్దాయి సృష్టించాడు."

"ముద్దాయి కూతురు సబ్బెళ్ళ సావిత్రి పరుగున వెళ్ళి తమ మేనమామకు చెప్పగా, అతడు వెంటనే గ్రామ మున్సిఫ్‌కు రిపోర్టు చేశాడు".

రాజమండ్రి రూరల్ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ టి. వి. రామచారావు, అనపర్తి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. జంగయ్య దర్యాప్తు కావించారు.

కృష్ణాజిల్లాలో బియ్యం ధర అదుపుకు ప్రభుత్వం చర్య

అవసరమైతే నిల్వాల విడుదలకు జిల్లా కలెక్టరుకు అనుమతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) మచిలీపట్టణం, జూన్ 30—

కృష్ణా జిల్లాలో క్వింటాలు బియ్యం ధర వంద రూపాయలకు మించి పోతుంటే, ధరను అదుపులో వుంచడానికి ఫుడ్ కార్పొరేషన్ వారి గిడ్డంగుల నుంచి బియ్యపు నిల్వలను విడుదల చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృష్ణా కలెక్టర్‌కు అనుమతి ఇచ్చినట్టు కృష్ణాజిల్లా సివిల్ సప్లయిస్ అధికారి తెలియజేశారు.

జిల్లాలో ఆహార పరిస్థితిని అధికారులు ఒక కంట కనిపెట్టి వున్నారని, అవసరమైనపుడు ఏజెంట్ల ద్వారాను, వంపిణీదారుల ద్వారాను బియ్యం అమ్మకం ఏర్పాటు జరుగుతుందని డి యస్ ఓ శ్రీ బాలాజి సింగ్ అన్నారు.

గిడ్డంగులలో సుమారు ఆరువేల టన్నుల నిల్వలున్నట్టు తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ గిడ్డంగుల పరీక్షల డైరెక్టర్ డాక్టర్ ఎస్. వి. సింగ్లే రాష్ట్ర అధికారులతో కలసి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని రైసుమిల్లులను పరీక్షించి మిల్లర్లతో చర్చలు జరిపారు.

ప్రొక్యూర్‌మెంట్‌లో ఫుడ్ కార్పొరేషన్ వారు సేకరించిన రెండవ పంట బియ్యంపై గల "టాలరెన్స్, రిజిక్షన్" శాతాన్ని ఏడి వరకు పెంచడానికి నిశ్చయించారు.

ఖమ్మం పరిషత్తు స్థాయీసంఘాల సమావేశాలు

వివిధ కార్యక్రమాలకు సొమ్ము మంజూరు

ఖమ్మం, జూన్ 30— ఖమ్మం జిల్లా పరిషత్ రెండవ స్థాయీసంఘం ఇటీవల సమావేశమైంది.

గ్రామీణ నీటి సరఫరా పథకంలోని ఒక టవ కేటగిరి కింద అసంపూర్ణంగా నిర్మాణం వదలివేసిన 527 బావుల మిగులు ఎనిని పూర్తిచేసేందుకు అయిదు లక్షల ఎనిమిది వేలు మంజూరు చేసింది.

జిల్లా కలెక్టరు శ్రీ అమ్‌జద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

తిరుమలాయపాలెంలోని ఒక రోడ్డు మరమ్మతుకు 10 వేల రూపాయలు, బూరగంపాడు రోడ్ల మరమ్మతులకు ఎనిమిది వేల రూపాయలు ఈ సంఘం మంజూరు చేసింది.

ఈ సంవత్సరం హెచ్. ఎస్. సి. పరీక్షలలో ఖమ్మం జిల్లా 61 శాతం ఉత్తీర్ణతను సాధించిందని, గొకినపల్లి, మధిర, రామన్నపాలెం, నిధానపురం. నిడిపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు నూటికి నూరుశాతం పరిజ్ఞానాలను సాధించినట్టు పరిషత్ చైర్మన్ శ్రీ జి. కొండలరావు తెలియపరచారు

ఖమ్మం జిల్లా పరిషత్ ఏడవ స్థాయీసంఘం సమావేశమయింది.

వివిధ గ్రామాలలోని హరిజనవాడలలో బావుల త్రవ్వకానికి వది వేల రూపాయలు, వెనుకబడిన కులాలకు చెందిన 93 మందికి స్కాలర్‌షిప్పులకుగాను 4, 735 రూపాయలు, వెనుకబడినవారికి హాస్టల్సు నిర్మాణానికి 57 వేలు, జిల్లా పరిషత్ కార్యాలయంలో కూరగాయల మడి పెంపకానికి 4,000 కొత్త గూడెం ఎలక్ట్రిసిటి అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయానికి విద్యుదీకరణం చేయడానికి 9000 మొదలైన పనులకు సొమ్ముమంజూరు చేసింది.

ధర్మాదాయ అధిపతులకు నోటీసులు

విజయవాడలో అయిదుగురికి అమలుజరిగిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 30— విజయవాడ పట్టణంలో కొన్ని ధర్మాదాయ సంస్థల ధర్మకర్తలు, భక్తుల వద్దనుంచి వసూలు చేసిన విరాళాలు క్రమంగా వినియోగింపబడుట లేదనే కారణంగా ఆదాయ వ్యయానికి సంబంధించిన పుస్తకాలను హాజరుపరచవలసినదిగా మచిలీపట్నం, దేవాదాయ, ధర్మదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఇటీవల నోటీసులను జారీ చేశారట.

ఈ విధమైన నోటీసులు పట్టణంలో అయిదుగురికి జారీచేసినట్టు తెలియవచ్చింది.

సంధ్యాలలో తరచు సైకిళ్ళ దొంగతనాలు

నంధ్యాల, జూన్ 30— ఇటీవల ఇక్కడ తరచు ఎవరో సైకిళ్ళను దొంగతనంగా తీసికొనిపోతున్నారు. బయటి ప్రదేశాలలో పెట్టిన సైకిళ్ళనేకాక ఇంటి ఆవరణలో పెట్టినవాటిని కూడా ఎత్తుకుపోతున్నారు.

ఇక్కడ సైకిళ్ళకు భద్రత లేదని, ఎవ్వరు ఎవరి సైకిల్ పోగలదో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గుంతకల్లులో నాటకాల పోటీలు

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు కళాసమితిచే సన్మానం

గుంతకల్లు, జూన్ 30— మొన్న ఇక్కడ నాటకాల పోటీలను "వద్దు శ్రీ" అవార్డు పొందిన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించారు. డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ బి. వెంకటరమణ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ నాగేశ్వరరావు తమ ప్రారంభోపన్యాసంలో గతకొమ్మిదేండ్లుగా కళావిషయకంగా కళాసమితి చేస్తున్న కృషిని శ్లాఘించారు.

"భగవంతుడు వున్నాడో లేదో నాకు తెలియదు. నా నటనే నాకు భగవంతుడు. నేను నటించే చోటే నాకు దేవాలయం, నటనపల్ల కలిగే అనుభూతే నాకు స్వర్గం. ఇంతవరకు 130 చిత్రాలవరకు నటించాను. వీటి మధ్య కొన్ని వేల ఉప పాత్రలునాచుట్టు తిరిగాయి. వీటి అనుభవమే నాకు ఒక సినీ యూనివర్సిటీఎడ్యుకేషన్ అయింది." అని ఆయన అభిభాషించారు.

కళాసమితి తరఫున శ్రీ అక్కినేని నాగేశ్వరరావును సన్మానించారు.

అంతకుముందు శ్రీ నాగేశ్వరరావు బళ్ళారి రాఘవ పటాన్ని ఆవిష్కరించారు.

కళాసమితి కార్యదర్శి శ్రీ హెచ్. రామాంజనేయులు సన్మానపత్రం సమర్పించారు.

చివరి రోజున బహుమతులను శ్రీమతి వెంకట రమణి ప్రదానంచేశారు.

ఫలితాలు

నాటకాలు: ఉత్తమ నాటకం: రవీంద్ర ఆర్ట్స్ — గుంతకల్లువారి "పల్లెపడుచు" ద్వితీయం సర్వోదయా నాటక సమాజ్, ప్రొద్దుటూరువారి "నిజం" నటుడు: "పల్లెపడుచు"లో సూరయ్య పాత్రధారి శ్రీ వై. విశ్వనాథయ్యద్వితీయ బహుమతి: "నిజం"లో శ్రీ ఎ. శివరామశాస్త్రి, నటి: "నిజం"లో కుమారి కె. లక్ష్మీదేవి ద్వితీయ బహుమతి: "పల్లెపడుచు"లో శ్రీమతి స్వరూప. సహాయ నటుడు: "పల్లెపడుచు"లో శ్రీ కె. భీమారావు, రంగాలంకరణ: "పల్లెపడుచు". దర్శకుడు: "పల్లెపడుచు" దర్శకుడు శ్రీ జె. చంద్రయ్య.

నాటికలు: ఉత్తమ ప్రదర్శనం: టి. సి. స్టాఫ్ అసోసియేషన్ - విజయవాడవారి "పెండింగ్ ఫైల్", ద్వితీయం: రవీంద్ర ఆర్ట్స్-గుంతకల్లువారి "ప్రతిధ్వనులు" నటుడు: "116"లో శ్రీ బి. కోదండ రామయ్య — ప్రొద్దుటూరు. ద్వితీయ బహుమతి: "ప్రతిధ్వనులు"లో శ్రీ జి. ఎం. ఎ. ఓబయ్య. నటి: "అగ్నిజ్వాల"లో శ్రీమతి సాయిలీల - బళ్ళారి. సహాయ నటుడు: "మారిన మనసులు"లో శ్రీ ఆర్. పరుశురామ్ — గుంతకల్లు. హాస్య నటుడు: "పెండింగు ఫైల్"లో సి. కె. సుబ్బారావు. వర్తమాన నటుడు: "పగబట్టిన పాము"లో ప్రభుదయాకర్ — గుంతకల్లు. రచన: "న్యాయం-చట్టం" రచన; శ్రీ ఎర్రంనేని చంద్రమౌళి. దర్శకత్వం: "పెండింగుఫైల్స్" దర్శకుడు శ్రీ ఎం సుధాకర్.

ఉత్తమ ఏకపాత్రాభినయ నటుడు: "చాణక్యుడు" శ్రీ వొన్నూరు సాంబ్, గుత్తి. ద్వితీయ బహుమతి: "కర్ణ" శ్రీ బాపయ్య, కల్లూరు.

మరికొన్ని ప్రత్యేక బహుమతులనుకూడ ఇచ్చారు.

తమిళ, కన్నడ ప్రదర్శన ఉత్తములకు కూడ బహుమతులను ఇచ్చారు.

న్యాయనిర్ణేతలుగా శ్రీ అమరప్రసాద్ శ్రీ టి. రాఘవేంద్రరావు. వ్యవహరించారు.

మలేరియా నిర్మూలన మందులో కల్తీ

గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్‌చే పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, జూన్ 30— మలేరియా క్రిమి సంహారక మందులో నీరు కల్పిన ఉదంతం మొన్న ఇక్కడ వెల్లడియైనది.

స్థానిక పురపాలక సంఘం ప్రజారోగ్య శాఖవారికి ఇక్కడి ఒక ఆయిల్ కంపెనీవారు సరఫరాచేసిన ఈ మందులో నీటిని కల్తీ చేసినట్టు కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ కటారి సత్యనారాయణరావు కనుగొని మునిసిపాలిటీ స్టోర్సుకు సంబంధించిన శానిటరీ ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేసి. దర్యాప్తు చేస్తున్నారు.

ఏంటి మలేరియా ఆయిల్ మొత్తం ఎనిమిదివందల లీటర్లు ఉండవలసి వుండగా కల్తీచేసిన పిదప కూడ ఏడువందల లీటర్ల వరకు మాత్రమే ఉన్నదని తెలుస్తున్నది.

గన్నవరం సమితిలో "ట్యూబెక్టమీ" శిబిరాలు

మరల ప్రారంభించనున్నట్టు జిల్లా వైద్యాధికారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గన్నవరం, జూన్ 30— కృష్ణాజిల్లా గన్నవరంలో గత అక్టోబర్‌లో సమితి అధ్యక్షులు డాక్టరు సి. ఎల్. రాయుడు అధ్వర్యాన సుమారు 2,200 మందికి ట్యూబెక్టమీ ఆపరేషన్లను నిర్వహించారు.

తిరిగి ఈ సమితిలో అయిదు గ్రామాలను కేంద్రాలుగా తీసుకొని సుమారు 15,00 మంది స్త్రీలకు సంతాన నిరోధక (ట్యూబెక్టమీ) ఆపరేషన్లు జరుగుతాయని జిల్లామెడికల్ ఆఫీసర్ శ్రీ పి. అర్జునరావు "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియజేశారు.

సమితి అధ్యక్షులు డాక్టర్ సి. ఎల్. రాయుడు కృష్ణవల్లమానికొండ, తేలప్రోలు, అనుగొండు, ముస్తాబాద, ఉంగుటూరు గ్రామాల పెద్దలనుంచి ఒక్కొక్క కేంద్రానికి పదివేల రూపాయల నగదు, 50 సెంట్ల భూమి చప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ అర్జునరావు వెల్లడించారు.

ఈ కేంద్రాలలో పరిసర గ్రామాలనుంచి ఒక్కొక్క బోట సుమారు మూడు వందల ఆపరేషన్లను తక్కువలేకుండా చేయగలరని ఆయన అన్నారు.

ప్రస్తుతంవున్న ఉపకేంద్రాల హాదాపెంచి పూర్తికాగానే శిబిరాలు ప్రారంభం కాగలవని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా అవసరమైన పత్రాలను మెడికల్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ రాఘవేం